విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:27 | volume::1, Issue::27 | ఆదివారం 24 అగష్టు 2025 పేజీలు : 8 వెల : 3.00


## 50 గంటల జైలుకే ఉద్యోగం ఊడితే

### 30 రోజుల జైలుకు పదవి పోవద్దా?



న్యూఢిల్లీ : ప్రధాని, ముఖ్యమంత్రులతో సహా ఎవరైనా అరెస్ట్ అయి 30 రోజులు జైలులో ఉంటే వారిని తొలగించేందుకు ప్రతిపాదించిన రాజ్యాంగం 130వ సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్న ప్రతిపక్ష నాయకులపై ప్రధాని మోడీ తీవ్రంగా విమర్శలు చేశారు. బెయిల్ మీద బయటకు వచ్చిన వారే ఈ బిల్లును ప్రధానంగా వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. అరెస్ట్ అయి జైలులో ఉండి అధికార ఫైళ్లపై సంతకం చేసిన ఓ సీఎం, బెయిల్ పై జైలు నుంచి బయటపడి తాను రాజ్యాంగాన్ని భ్రష్టుపట్టిస్తున్నానని విమర్శిస్తున్న మరో నాయకుడు, రైల్ కా ఖేల్ లో పాల్గొన్న మరో నాయకుడు.. వీళ్లే ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నారని మోడీ విమర్శిస్తూ, అరవింద్ కేజ్రీవాల్,రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్‌లను పరోక్షంగా నిందించారు. బీహార్‌లోని గయలో శుక్రవారంనాడు నిర్వహించిన భారీ బహిరంగసభలో ప్రధాని ప్రసంగించారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు నెల రోజుల పాటు జైలులో ఉండే సిఎం, పిఎం, మంత్రులు ఎందుకు పదవిని కోల్పోకుండా ఉండాలని మోడీ ప్రశ్నించారు. అవినీతికి వ్యతిరేకంగా ఎన్‌డిఎ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని మోడీ అన్నారు. చివరకు ప్రధాని కూడా ఆ చట్టం పరిధిలోకి వస్తున్నారని గుర్తు చేశారు. కొత్త బిల్లు ప్రకారం ఎవరైనా అధికారపదవిలో ఉండి, అరెస్ట్ అయి 30 రోజులు జైలులో ఉంటే, బెయిల్ పొందలేకపోతే , వారు 31 వ రోజున రాజీనామా చేయవలసి ఉంటుందని, లేని పక్షంలో తొలగించ బడతారని ప్రధాని వివరించారు. రాజకీయాల్లో నైతికత పెంచే ఈ చట్టం ప్రధానికి కూడా వర్తిస్తుందని ఆయన గుర్తు చేశారు.

## బీసీ రిజర్వేషన్లపై


### కాంగ్రెస్ సరికొత్త వ్యూహం!




తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న సందిగ్ధతకు రాష్ట్ర ప్రభుత్వం తెరదించింది. బీసీ రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నప్పటికీ, ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించింది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పార్టీ తన తరఫున పోటీ చేసే అభ్యర్థుల్లో 42 శాతం సీట్లను బీసీ వర్గాలకు కేటాయించి ఎన్నికల బరిలోకి దిగనుంది. రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం రూపొందించిన బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి పరిశీలనలో ఉంది. ఈ ప్రక్రియకు మరింత సమయం పట్టే అవకాశం ఉండటంతో, ఎన్నికలను ఆలస్యం చేయడం సముచితం కాదని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలో, చట్టపరమైన ఆమోదం కోసం వేచి చూడకుండా పార్టీ స్థాయిలో రిజర్వేషన్లను అమలు చేసి ప్రజాతీర్పు కోరాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంతో, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేసే స్థానాల్లో 42 శాతం టికెట్లను బీసీ అభ్యర్థులకే కేటాయించనుంది. బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూనే, ఎన్నికల ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుంది. గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పీఏసీ, టీపీసీసీ అడ్వైజరీ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహంపై చర్చించినట్లు సమాచారం.

## భారత సొంత స్పేస్ స్టేషన్ నమూనాను

### ఆవిష్కరించిన ఇస్రో




న్యూఢిల్లీ: అంతరిక్ష రంగంలో భారత్ మరో చారిత్రక ఘట్టానికి నాంది పలికింది. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'భారతీయ అంతరిక్ష్ స్టేషన్' (బీఏఎస్) ఏర్పాటు దిశగా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) కీలక ముందడుగు వేసింది. శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో ఈ ప్రతిష్ఠాత్మక స్పేస్ స్టేషన్ మాడ్యూల్ నమూనాను తొలిసారిగా ఆవిష్కరించింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే, ప్రస్తుతం ఉన్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్), చైనాకు చెందిన తియాంగాంగ్ తర్వాత సొంతంగా అంతరిక్షంలో పరిశోధనా కేంద్రాన్ని నిర్మించుకున్న దేశంగా భారత్ చరిత్ర సృష్టిస్తుంది. ఇస్రో ప్రణాళికల ప్రకారం, 2028 నాటికి తొలి మాడ్యూల్ (BAS-01) ను ప్రయోగించనున్నారు. ఆ తర్వాత దశలవారీగా విస్తరించి, 2035 నాటికి మొత్తం ఐదు మాడ్యూళ్లతో పూర్తిస్థాయి అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## యూఎస్‌లో విదేశీయులపై

# డేగకన్ను

అమెరికాలో విదేశీయులపై వేటు వేసేందుకు ట్రంప్ యంత్రాంగం సిద్ధమైంది. అమెరికాలో చెల్లుబాటు అయ్యే సుమారు 5.5కోట్ల మంది వీసాలను బహిష్కరణ నేరాల కోసం పరిశీలిస్తున్నామని ట్రంప్ యంత్రాంగం గురువారం తెలిపింది. వీసా నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన వారిని దేశం నుండి బహిష్కరించనున్నట్లు పేర్కొంది. పలు దేశాలకు చెందిన పర్యాటకులు సహా యుఎస్ వీసా కలిగిన వారందరూ 'నిరంతరం పర్యవేక్షణ'కు లోబడి ఉంటారని, వారు అమెరికాలోకి ప్రవేశించడానికి లేదా నివసించేందుకు అనుమతి పొందేందుకు అర్హులనే సంకేతాలను దృష్టిలో ఉంచుకుని ఉంటారని స్టేట్ డిపార్ట్‌మెంట్ మీడియా ప్రశ్నకు ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో తెలిపింది. నేర కార్యకలాపాలు, ప్రజా భద్రతకు ముప్పు, ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొనడం, లేదా ఉగ్రవాద సంస్థకు మద్దతు ఇవ్వడం వంటి సమాచారం వెల్లడైతే.. ఆ వ్యక్తులపై అనర్హత వేటు వేయనున్నట్లు ఆ విభాగం తెలిపింది. అటువంటి సమాచారం దొరికితే వీసా రద్దు చేయబడుతుందని, వారు అమెరికాలోనే ఉంటే బహిష్కరణకు గురవుతారని పేర్కొంది. వారిపై విస్తృత పర్యవేక్షణ ఉంటుందని, అమెరికాలో ఉండేందుకు అనుమతి పొందిన వారిని సైతం అకస్మాత్తుగా దేశం నుండి బహిష్కరించవచ్చని విదేశాంగ సూచించింది. తమ పరిశీలనలో భాగంగా అందుబాటులో ఉన్న సమాచారాన్నంతటినీ సమీక్షిస్తామని, చట్ట అమలు లేదా ఇమ్మిగ్రేషన్ రికార్డులు లేదా వీసా జారీ అనంతరం వెలుగులోకి వచ్చిన ఇతర సమాచారాన్ని అనర్హత కోసం వినియోగించవచ్చని తెలిపింది. వాణిజ్య ట్రక్ డ్రైవర్లకు వర్కర్ వీసాలు జారీ చేయడం కూడా అమెరికా నిలిపివేస్తుందని విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో గురువారం తెలిపారు. ఈ మార్పు వెంటనే అమల్లోకి వస్తుందని అన్నారు. అయితే అమెరికాలో ఎంతమంది విదేశీ ట్రక్ డ్రైవర్లు ఉన్నారన్న ప్రశ్నకు ఆ విభాగం స్పందించలేదు.

## ఇంటి నిర్మాణం రూ. 5 లక్షలతో

### పూర్తయ్యే పరిస్థితి లేదు



**– మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్...**

**– యూరియా సమస్య కూడా పరిష్కారం కావాలని ఆశిస్తున్నామన్న ఈటల రాజేందర్...**

తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ కలిశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు అంశంపై ఆయన మంత్రిని కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణకు కేంద్రం నుంచి ఎక్కువ నిధులు రావాలని బీజేపీ ఎంపీలుగా తాము కూడా కోరుకుంటామని అన్నారు. బీజేపీ ఎంపీలం అయినప్పటికీ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని చెప్పారు. యూరియా సమస్య కూడా పరిష్కారం కావాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా ఉండాలని, అనవసరంగా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేయవద్దని కోరారు.

## పెండింగ్ ప్రాజెక్టులకు

### నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి!



ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందించవలసిందిగా కేంద్ర ఆర్థికమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. సాస్కి, పూర్వోదయ పథకం తరహాలో రాష్ట్రానికి నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. పలువురు కేంద్రమంత్రులతో వరుసగా సమావేశం అవుతూ రాష్ట్ర సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్తున్నారు. ఈ మేరకు రాష్ట్రానికి ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరుతున్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రంలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందించవలసిందిగా కేంద్ర ఆర్థికమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటివరకు ప్రత్యేక మూలధన పెట్టుబడి సహాయం పథకం కింద రూ. 2,010 కోట్లు లభించాయని తెలిపారు.రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న మూలధన ప్రాజెక్టుల కోసం అదనంగా రూ. 5,000 కోట్లు కేటాయించాలని వినతి పత్రం సమర్పించారు. అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగిల్ నోడల్ ఏజెన్సీ ప్రోత్సాహక పథకం మార్గదర్శకాల ప్రకారం రూ. 250 కోట్ల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలపై తగు ఉత్తర్వులు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. తూర్పు ప్రాంత రాష్ట్రాల సమగ్రాభివృద్ధి కోసం కేంద్రం ప్రకటించిన పూర్వోదయ పథకాన్ని స్వాగతిస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి. ఈ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రయోజనం పొందగలదని తెలిపారు. దీని విధివిధానాలు రూపొందించి త్వరగా ఈ పథకాన్ని అమల్లో తేవాలని ముఖ్యమంత్రి కోరారు

## ప్రశాంత వాతావరణంలో

### పండుగలు జరుపుకోవాలి



గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు.రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబీ పండుగ నేపథ్యంలో శాంతి కమిటీ సభ్యులతో, ఏర్పాట్లపై అధికారులతో కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మున్సిపల్, విద్యుత్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో నగరంలో లో-లెవెల్ లో ఉన్న విద్యుత్ తీగలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గణేష్ నిమజ్జనానికి వెళ్లే రూట్లలో విద్యుత్ తీగల విషయంలో ఆ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రూట్ క్లియరెన్స్ సమర్పించాలని అన్నారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబి పండుగలకు ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వినాయక నిమజ్జనం రోజున సాధ్యమైనంత త్వరగా విగ్రహాలను నిమజ్జన ఉత్సవానికి తరలించాలని కోరారు. విగ్రహాలను నిమజ్జనానికి తరలించే రూట్లలో పూర్తిస్థాయి మరమ్మతులు చేయాలని అధికారులను కోరారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ఈసారి నగరంలో సుమారు 3300 గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. నిర్వాహకులు పోలీస్ వెబ్సైట్లో గణేష్ మండపం పూర్తి వివరాలు నమోదు చేయాలని, తద్వారా వారికి తగిన సేవలు అందుతాయని తెలిపారు. చెరువుల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని, డ్రైవర్లు, మెకానిక్, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుతామని తెలిపారు. ప్రత్యేకంగా రాత్రి సమయాల్లో మండపాల నిర్వాహకులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిందితుడిని మా ముందుకు తీసుకురావాలి

- సహస్ర హత్య వెనుక బాలుడి తల్లిదండ్రుల ప్రమేయం ఉంది...
- 'క్రికెట్ బ్యాట్ కోసం కాదు, ఇంట్లోని డబ్బు కోసమే బాలుడు వచ్చాడు...
- కేసును పోలీసులు తప్పుదోవ పట్టిస్తున్నట్టు మాకు అనుమానం ఉంది...
- న్యాయం జరగకపోతే పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటాం...
- సహస్ర తండ్రి కృష్ణ డిమాండ్...



హైదరాబాద్ : నిన్న హత్యకు గురైన కూకట్‌పల్లిలోని సహస్ర ఇంటికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ వచ్చింది. ఘటనాస్థలిని పరిశీలించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య ఘటనపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలుడిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. సీఎంతో మాట్లాడి బాలిక కుటుంబ సభ్యులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.


మిగితా 7లో...

## వెంకటాపురం శ్రీరామ కమ్యూనిటీ బస్తీ సమస్యలపై వాసుల వినతి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 23 మన వార్త :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంకటాపురం శ్రీరామ కమ్యూనిటీ బస్తీ వాసులు కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ ని కలిసి తమ కాలనీ సమస్యలను తెలియజేశారు. బస్తీలో డ్రైనేజీ లైన్లు పాడైపోవడంతో పాటు రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం డ్రైనేజీ రీమోడలింగ్ చేయడంతో పాటు సీసీ రోడ్లను వేయించాలంటూ కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు పి.ఎం. శంకర్, విజయశేఖర్, సత్యనారాయణ, అశోక్, రాజు, మురళి, నరేందర్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. బస్తీ వాసులు మాట్లాడుతూ, కాలనీ అభివృద్ధి కోసం అధికారులు తగిన చర్యలు తీసుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు.

## నిరుపేద కుటుంబానికి సహాయం...



**జమ్మికుంట, ఆగస్టు 23( మన వార్త ప్రతినిధి):** నిరుపేద కుటుంబానికి పీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సాయిని రవి సహాయం చేశారు. మున్సిపలిటీ పరిధిలోని 24 వ వార్డుకు చెందిన స్రవంతి(25) అనారోగ్యంతో మృతి చెందింది. వారికి నివాసం లేకపోవడంతో సాయిని రవి స్పందించి నిత్యావసర సరుకులు అందించి సహాయం చేశారు. సమీపంలోని ఒక షెడ్డులో అవసం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి డబుల్ బెడ్ రూమ్ ఇంటిని ఇప్పించేలా ప్రయత్నం చేస్తానని తెలిపారు. అధికారులు ఈ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## ప్రతిభ పాటవ పోటీలలో విద్యోదయ విద్యార్థులు...




**జమ్మికుంట, ఆగస్టు 23( మన వార్త ప్రతినిధి):** ఈనాడు ప్రతిభ పాటవ పోటీలలో విద్యోదయా విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వ్యాసరచన పోటీలు నిర్వహించగా 7,8,9,10 తరగతుల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ చాటి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ యెబుసీ ఆర్యన్ కౌశిక్ బహుమతులు అందజేశారు. పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు. చదువుతోపాటు అన్నిరంగాల్లో ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు సూచించారు.

## లక్ష్మీ ఎంక్లేవ్ డ్రైనేజీ సమస్య కాలనీవాసుల ఆందోళన..



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 23 మన వార్త :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని 133వ డివిజన్ లక్ష్మీ ఎంక్లేవ్‌లో గత పది రోజులుగా డ్రైనేజీ సమస్య తీవ్రరూపం దాల్చింది. గటర్లలో మురుగునీరు నిల్వవడంతో దుర్వాసనతో పాటు దోమలు, పురుగులు పెరిగి కాలనీవాసుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. పిల్లలు, వృద్ధులు, మహిళలు బయటకు రావడానికే ఇబ్బంది పడుతున్న పరిస్థితి నెలకొంది. మైనంపల్లి హనుమంతరావు బిఆర్ఎస్ పార్టీలో ఉన్న సమయంలో 560 మీటర్ల డ్రైనేజీ వ్యవస్థకు సాంక్షన్ లభించినా, పార్టీ మారడంతో ఆ పనులు మధ్యలోనే ఆగిపోయాయని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితి కారణంగా కాలనీ రోడ్లు గుంటలతో నిండిపోవడంతో వర్షం పడితే పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. వాటర్ బోర్డ్ డిపార్ట్మెంట్ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. లక్ష్మీ ఎంక్లేవ్, సాయి రెడ్డి కాలనీ, బృందావన్ కాలనీ, శివనగర్ వంటి ఐదు ఆరు కాలనీల డ్రైనేజీ నీరు మొత్తం ఈ ప్రాంతం గుండా పోవడం వల్ల మురుగునీరు వీధుల్లో నిల్వ అవుతోంది. దీనివల్ల మలేరియా, డెంగ్యూ, వైరల్ ఫీవర్ లాంటి వ్యాధుల భయం ప్రజల్లో నెలకొంది. లక్ష్మీ ఎంక్లేవ్ కాలనీ ప్రెసిడెంట్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ "ఎన్నికలు అయినప్పటి నుండి మా కాలనీకి ఎమ్మెల్యే, ఎంపీ ఒక్కసారి కూడా రాకపోవడం చాలా బాధాకరం. మా సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదు. మేము ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసినా స్పందన రాలేదు. ఇప్పుడు మాకు చేయూత కావాలి" అని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీవాసులు చెబుతూ "ఒకవైపు అభివృద్ధి చేస్తామని హామీలు ఇస్తారు, కానీ మాదిరి ప్రాంతాలు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడ్డాయి. పిల్లలు స్కూల్‌కి వెళ్లడానికి కూడా మురుగు నీటిలోంచి నడవాల్సి వస్తోంది. వాహనాలు తరచూ చెదిరిపోతున్నాయి. ఈ సమస్యను పట్టించుకోకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం అని హెచ్చరించారు. స్థానికులు తక్షణమే అధికారులు జోక్యం చేసుకొని పనులు పూర్తి చేసి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని, లేకపోతే తాము పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని స్పష్టం చేస్తున్నారు. ప్రజా సమస్యలను అతి తక్కువ ప్రాధాన్యంగా చూడటం తప్పని, ఎవరైనా వచ్చి పరిస్థితిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్టర్ అశోక్ సస్పెండ్



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 23( మన వార్త ప్రతినిధి రాజు)** మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ అశోక్ కుమార్ సస్పెండ్ అయ్యారు. బాచుపల్లి లో సర్వే నెంబర్ 83 భూ నిషేధం లో ఉన్న భూమిని గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసినందుకు ఉన్నత అధికారులు సస్పెండ్ చేశారు. ఈ నిషేధిత భూమి బదిలీలో భారీగా నగదు చేతులు మారినట్లు సమాచారం. కోట్లు విలువ చేసే భూమిని సబ్ రిజిస్ట్రార్ గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా ప్రభుత్వానికి స్టాంపు డ్యూటీ తగ్గించారని 22ఏ లో, నిషేధిత జాబితాలో ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేయడం పై ఐజి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

## ఓయూ జేఏసీ పిలుపు రాష్ట్ర వ్యాప్తంగా మార్వాడి గో బ్యాక్''బంద్ ఘన విజయం



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఆగస్టు 23, మనవార్త** ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ పిలుపుతో జరిగిన "మార్వాడి గో బ్యాక్" బంద్ రాష్ట్రవ్యాప్తంగా విజయవంతమైనది. ఆగస్టు 22 ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి తెలంగాణ బంద్ పిలుపునిచ్చిన సందర్భంగా గురువారం రాత్రి కొత్తపల్లి తిరుపతి, వేణుగోపాల్, పోలీసులు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన ఓయూ జేఏసీ నాయకులను, శుక్రవారం విడుదల చేశారు. విడుదలైన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి, వేణుగోపాల్, పాపారావు లను ఉస్మానియా ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఉస్మానియా విద్యార్థులు ఘన స్వాగతం పలికి,పూలదండలతో సత్కరించారు. అనంతరం ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు ఉమ్మడి పది జిల్లాల్లో గో బ్యాక్ మార్వాడి ఉద్యమం విజయవంతమైనదని తెలిపారు. మార్వాడి వ్యాపార వర్గాలు స్థానికుల ఉపాధి అవకాశాలను హరిస్తున్నాయని, ఆర్థిక వ్యవస్థను ఆధీనంలోకి తీసుకుంటున్నాయని తీవ్రంగా ఖండించారు. ఈ అన్యాయం కొనసాగనివ్వబోమని స్పష్టం చేశారు. విద్యార్థులు, తెలంగాణ ప్రజలు పోరాడితేనే ప్రాంతీయ హక్కులు రక్షించబడతాయని మార్వాడి దోపిడి పైన త్వరలో బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు,ఈ సందర్భంగా ఓయూ జేఏసీ నాయకులు వేణుగోపాల్, పాపారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బంద్ విజయవంతం కావడం ఒక చారిత్రక సంఘటనగా పేర్కొంటూ,దీనికి సహకరించిన విద్యార్థి సంఘాలు,నిరుద్యోగ సంఘాలు,కవులు కళాకారులు,మేధావులు, యువజన సంఘాలు,కుల సంఘాలు, తెలంగాణ వ్యాపారుల సంఘాలు, మరియు తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. చంద్రశేఖర్, దరువు రమేష్, శివాజీ, కుమార్, రమేష్, చరణ్, అరుణ్, శ్రీను, మహేష్, రాజు, రామ్, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ హితమైన మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 23 ( మన వార్త ప్రతినిధి )** పర్యావరణ హితమైన మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి ఆధ్వర్యంలో మట్టి గణపతులపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. పర్యావరణ సంరక్షణ కోసం జిల్లాలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి ఆధ్వర్యంలో 2,000 మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా ఇట్టి విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఆది దేవుడైన వినాయకుడిని మట్టితో తయారు చేసి పూజించటం ద్వారా సత్ఫలితాలు లభిస్తాయని, మన ఆకాంక్షలు నెరవేరుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్లాస్టర్ అఫ్ ప్యారీస్ కు బదులుగా మట్టి విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణ సంరక్షణ జరుగుతుందని, మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అసిస్టెంట్ సైంటిస్ట్ జ్యోతి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, రాంచందర్, తహశీల్దార్ ఫారూక్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు :జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**-మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్.....**


**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు -23 ( మన వార్త ప్రతినిధి )** మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై ఎస్పి మహేష్ బి గీతే తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాల పై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తీసుకున్న నిర్ణయం ప్రకారం ఇప్పటి వరకు 18 అవగాహన కార్యక్రమాలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. విద్యా సంస్థలకు 100 గజాల పరిధిలో ఎక్కడా కూడా టోబాకో, మద్యం విగ్రహాలు జర్గకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ టెస్ట్ నిర్వహించేందుకు వీలుగా పోలీసు, ఎక్సైజ్ శాఖ వద్ద అవసరమైన మేర మూత్ర పరీక్ష కిట్లు అందుబాటులో పెట్టడం జరిగిందని అన్నారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో వినాయక నిమజ్జనం సందర్భంగా మద్యం షాపులు మూసి వేయాలని, దీనికి సంబంధించిన ఆదేశాలను వెంటనే జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడ మద్యం విక్రయాలు జర్గవద్దని అన్నారు. జిల్లాల ఎక్కడ కూడా గంజాయి సాగు జర్గకుండా పక్కా పర్యవేక్షణ ఉండాలని అన్నారు. గంజాయి సాగు చేసే రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల సహాయాన్ని రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గంజాయి కేసులలో నిందితులకు శిక్ష పడేలా చూడాలని అన్నారు. జిల్లాలోని గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఎక్కడా కూడా పిల్లలకు సిగరెట్ లిక్కర్ అమ్మకుండా చూడాలని, దీనిపై గ్రామ పంచాయతీలలో తీర్మానాలు చేయాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎస్పి మహేష్ బి గీతే మాట్లాడుతూ, జిల్లాకు గంజాయి రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. డ్రగ్స్ నియంత్రణ కోసం అన్ని శాఖల అధికారులు సమయంతో పని చేయాలని అన్నారు. జిల్లాకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వలస కార్మికుల పై నిఘా పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల వేములవాడ ఆర్డిఓ లు వెంకటేశ్వర్లు రాధాబాయి వ్యవసాయ శాఖ అధికారి అఫజలి బేగం డిఇఓ వినోద్ కుమార్ మున్సిపల్ కమిషనర్లు ఎక్సైజ్ ఇరిగేషన్ లేబర్, ఫుడ్ ఇన్స్పెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్ ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన విద్యార్థులు తల్లిదండ్రులు




**పెబ్బేరు. ఆగస్టు23 (మన వార్త ప్రతినిధి)** తెలంగాణ మోడల్ స్కూల్ పెబ్బేరు మెయిన్ గేట్ నుండి స్కూలుకు వెళ్లే రహదారిలో వర్షం నీరు నిలువ ఉండడం వల్ల స్కూలుకు వెళ్లడానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ ఖాజాకి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేష్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ చిన్న గోపాల్,పకీరయ్య మోసిన్, సిడి బుచ్చయ్య నర్సింహులు,పిడి కమలాకర్ మంజునాథ్ తదితరులు వినతి పత్రాన్ని అందించారు,

## బీసీ కమిషన్ చైర్మన్ ని కలిసిన డాక్టర్ శేషు



**హనుమకొండ ఆగస్టు23(మనవార్త ప్రతినిధి):**స్థానిక సంస్థలలో 42 శాతం బిసి రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కి బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ఒక నివేదిక అందజేశారు.స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లులో ఉన్న లోపాలు రిజర్వేషన్లు సాధించడానికి ఉన్న అడ్డంకులు సవాళ్లు సమస్యలను రిజర్వేషన్లు సాధించడానికి ఉన్న మార్గాలను నివేదిక ద్వారా కమిషన్ చైర్మన్ కి అందజేశామని డాక్టర్ శేషు తెలియజేసినారు.తమిళనాడు రాష్ట్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతోనే 69 శాతం రిజర్వేషన్ సాధించాయనే విషయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో రిజర్వేషన్లు సాధించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాన్ని కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లినారు.రిజర్వేషన్ల సాధనలో ఒక సుదీర్ఘ చట్ట రాజ్యాంగ న్యాయ ప్రక్రియ ఇమిడి ఉందని డాక్టర్ శేషు అభిప్రాయబడినారు.రాష్ట్రంలో బీసీ కార్పొరేషన్ ఎంబిసి కార్పొరేషన్ తరహాలోనే సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేసే విధంగా కమిషన్ ప్రభుత్వానికి సూచనలు చేయాలని విజ్ఞప్తి చేసినారు.ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ రిజర్వేషన్ల సాధనకి ఉన్న అన్ని మార్గాలను ఉపయోగించుకొని రిజర్వేషన్ల సాధనకి కమిషన్ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

## క్రీడాజ్యోతి పాలసీ సిద్ధం చేస్తున్నాం: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ ఆగస్టు 23 (మన వార్త)** వేములవాడ పట్టణంలోని నాంపల్లిలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అర్బన్ మండలస్థాయి ఆటల పోటీల్లో శుక్రవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాన్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని ఇస్తాయన్నారు. యువత గంజాయి రహిత రాష్ట్ర నిర్మాణానికి సహకరించాలన్నారు. 2036 ఒలింపిక్స్ నాటికి తెలంగాణ నుంచి పతకాలు సాధించేలా ప్రభుత్వం క్రీడాజ్యోతి పాలసీ సిద్ధం చేస్తోందన్నారు.

## జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి సందర్శన



**కొడిమ్యాల:ఆగస్టు 23 మన వార్త ప్రతినిధి శ్రీనివాన్**

కొడిమ్యాల మండలంలోని తిప్పాయపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రంలో జరుగుచున్న %చీూూూ% పనులను జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం శ్రీనివాన్ గారు తనిఖీ చేశారు. తిప్పాయపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రం ఎన్నిక కావడం జరిగినది అందులో జరిగే పనులను పరిశీలించారు, అక్కడి రికార్డులను మరియు రిజిస్టర్ లను పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేసుకుని, రికార్డులు రిజిస్టర్ ల అప్డేట్ చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. త్వరలో జరిగే లో తిప్పాయపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ విజయం సాధించాలని తగు సూచనలు చేశారు. అక్కడి నుండి గ్రామంలో జరుగుతున్న ఫీవర్ సర్వేను ఇంటింటికి తిరుగుతూ తనిఖీ చేశారు. ఫీవర్స్ ఉన్నవారికి తగిన మందులు ఇవ్వాలని, డ్రైడే పాటించాలని, నీరు ఎక్కువగా ఇవ్వకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, వర్షాకాలంలో వచ్చే వ్యాధుల నుండి ప్రజలందరినీ అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలని సిబ్బంది అందరికీ సూచనలు చేశారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని, సూచించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ గారు, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ సత్యనారాయణ గారు, మండల వైద్యాధికారులు డాక్టర్ నరేష్ డాక్టర్, పరమేశ్వరి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, ఎం ఎల్ హెచ్ పి మహిపాల్, ఏఎన్ఎంలు మరియు ఆశాలు పాల్గొన్నారు.

## పొలాల అమావాస్య గ్రామదేవతలకు ఇలా చేయండి



**వేములవాడ ఆగస్టు23 ( మనవార్త)** పొలాల అమావాస్య నేపథ్యంలో ఆయా గ్రామదేవతలకు, వ్యవసాయ పనులకు ఉపయోగించే ధర్మదేవత స్వరూపమైన ఎద్దులకు ఇంట్లో పూజలు నిర్వహించడం ద్వారా సకల శుభాలు కలుగుతాయని రాజన్న ఆలయ అర్చకులు రాజేశ్వర్ శర్మ తెలిపారు. గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో ఒడిబియ్యం సమర్పించి, అమ్మవారికి ఇష్టమైన దోసకాయ, మొక్కజొన్న కంకి, పొట్లకాయలతో నైవేద్యం పెట్టి పూజించాలన్నారు. నేడు పరమశివుడిని దర్శించుకుంటే స్వామివారి ఆశీస్సులు పొందుతామన్నారు..

## విశ్వకర్మ నాయకులకు సన్మానం



**మల్యాల, ఆగష్టు 23(మన వార్త ప్రతినిధి)** మల్యాల మండల విశ్వకర్మ కుల పరిషత్ అధ్యక్షులుగా బాసోజి గోవర్ధన్, అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జగిత్యాల జిల్లా సంయుక్త కార్యదర్శిగా కొత్తపెల్లి బ్రహ్మచారి ఎన్నికైనందున స్థానిక చేయూత యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మల్యాల మాజీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, గాజుల రాములు, బిజెపి నాయకులు బోట్ల ప్రసాద్, కరబుజ చక్రం, ఒడ్నాల నారాయణ, ముకుందు గంగాధర్, స్థానిక ఎన్నారై భూక్య రాజేందర్, చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కస్తూరి మహేష్, కస్తూరి ప్రసాద్, నక్క సత్యం, తాటిపాముల జగదీశ్వర్, పడాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌కు కాంగ్రెస్ ఎస్సీ సెల్ లక్ష్మీదేవి పల్లి మండల్ అధ్యక్షులు కొప్పుల రమేష్ ఘన సత్కారం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 23 (మనవార్త ప్రతినిధి)** కొత్తగూడెం పట్టణానికి నూతన ట్రాఫిక్ ఎస్ఐగా నియమితులైన ప్రవీణ్ కుమార్‌ను లక్ష్మీదేవిపల్లి కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, కొప్పుల రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, బొకేతో సత్కరించారు. ఈ సందర్భంగా పట్టణంలో పెరుగుతున్న వాహన రద్దీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతూ, ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.అవసరమైనప్పుడు కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ట్రాఫిక్ సమస్యలను నియంత్రించగలిగితే పట్టణానికి మేలని కొప్పుల రమేష్ ఈ సందర్భంగా అన్నారు. స్థానిక ప్రజలు కూడా ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించాలనే విజ్ఞప్తి చేశారు.ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ప్రజా సహకారంతోనే సమర్థవంతమైన ట్రాఫిక్ నిర్వహణ సాధ్యమవుతుందని, పట్టణంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చాడు. ట్రాఫిక్ నియంత్రణలో నూతన పద్ధతులు అమలు చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడతానని పేర్కొన్నాడు.ఈ సత్కార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## అంబేద్కర్ భవన్ ,పబ్లిక్ టాయిలెట్స్, బస్ షెల్టర్ కొరకు కలెక్టర్ కు వినతి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు23 (మన వార్త ప్రతినిధి )**

సుజాతనగర్ మండల కేంద్రంలో బస్ షెల్టర్ ,పబ్లిక్ టాయిలెట్స్, అంబేద్కర్ భవన్ ఏర్పాటు చేయాలని కోరుతూ మాదిగ ఐక్యవేదిక సుజాతనగర్ మండల కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు శనివారం నాడు వినతి పత్రం అందజేశారు, బహుజన మహాత్ముడు జ్యోతిరావు పూలే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కార్యక్రమాలు నిర్వహించేందుకు మండల కేంద్రంలో వేదిక లేక రోడ్లపై మహనీయుల చిత్రపటాలు ఉంచి కార్యక్రమాలు నిర్వహించవలసి వస్తున్నదని ,బస్ షెల్టర్ లేనందున ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నదని, పబ్లిక్ టాయిలెట్స్ లేక మహిళలు మరియు అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు ,ఐక్యవేదిక నాయకులు స్పందిస్తూ సమస్యలపై వినతి పత్రం అందించిన వెంటనే కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, అంబేద్కర్ భవన్ బస్సు షెల్టర్ త్వరలో ఏర్పాటుకు కృషి చేస్తానని ,పబ్లిక్ టాయిలెట్స్ పనులు వేగవంతం అవుతాయని కలెక్టర్ అన్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్ ,కార్యదర్శి గుండేటి వెంకట రాములు, గౌరవ సలహాదారులు కనుకుంట్ల నిర్మల, బుడగ జంగాల జిల్లా నాయకులు సిరిగిరి మురళి, సహాయ కార్యదర్శి కేసు పాక వెంకటేశ్వర్లు ,ప్రత్యేక ఆహ్వానితులు మురిపిటి నాగేష్, సిరికొండ ప్రసాద్, మండల నాయకులు దంసలపూడి నాగరాజు ,వేల్పుల రాజు, కుక్కమూడి ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు

## బీడుభూములకు సాగునీళ్లు అందించిన అపరభగీరథుడు కేసీఆర్...



**-జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు సిద్ధం వేణు...**

**ఇల్లంతకుంట,ఆగస్టు 23 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని అన్నపూర్ణ రిజర్వాయర్ వద్ద శనివారం మండల పార్టీ అధ్యక్షులు పల్లె నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు సిద్ధం వేణు మాట్లాడుతూ,"సమైక్యాంధ్ర పాలనలో సాగునీటి కోసం గోసపడ్డ తెలంగాణ రైతులు నేడు కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లను అందుకుంటున్నారు.ఈ ప్రాజెక్టును సాకారం చేసిన కేసీఆర్ అపరభగీరథుడు. అయితే ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పాలనలో మేడిగడ్డ బరాజ్ సమస్యలను పరిష్కరించకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు.మేడిగడ్డలో కుంగిన పిల్లర్లకు వెంటనే మరమ్మతులు చేయాలి," అని అన్నారు.అలాగే అన్నపూర్ణ రిజర్వాయర్ ద్వారా ఇల్లంతకుంట,బెజ్జంకి మండలాల్లోని చెరువులు నింపాలని,మధ్యమానేరు కుడికాల్వ ద్వారా ఇల్లంతకుంట,గన్నేరువరం,బెజ్జంకి మండలాల్లోని చెరువులు, కుంటలు నింపాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి రాజిరెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు ఒగ్గు నరసయ్య,కేతిరెడ్డి వెంకట నరసింహారెడ్డి,ఉదతల వెంకన్న,బిల్లవేని పరుశురాం,ఎండి సాదుల్,వడియాల సత్యనారాయణ రెడ్డి,బాల గౌడ్,వోల్లాల రవి,ఆకుల శ్రీనివాస్,పందుగు భాస్కర్,చిలువేరు సంతోష్ రెడ్డి,అవారు బాబు,సతీష్,బాలయ్య,అక్కరవేణి చంద్రమౌళి,బుర్ర బాలకిషన్ యాదవ్,నవీన్ ముదిరాజ్,పత్రి అంజయ్య యాదవ్,ఓరుపుల రాములు యాదవ్,కొట్టే వెంకన్న,కేశవేణి శ్రీనివాస్,కనకయ్య,బైరి బాలయ్య,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల నిర్లక్ష్యంవిద్యార్థుల ఇబ్బందులు..



**-ఎన్‌హెచ్ఆర్‌సి మండల అధ్యక్షుడు కాసుపాక శ్రీనివాస్ ఆవేదన...**

**ఇల్లంతకుంట,ఆగస్టు 23 (మన వార్త ప్రతినిధి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్‌పేట గ్రామానికి వెళ్లే రహదారులు బాగా దెబ్బతిన్నాయి.అనంతారం,వెల్జిపూర్,ఓబులాపూర్ గ్రామాల నుండి రోజూ దాదాపు 400 మంది విద్యార్థులు తెలంగాణ మోడల్ స్కూల్‌కి ఆటోలు,బస్సులలో వస్తున్నారు.రోడ్డు పరిస్థితి చాలా దుర్భరంగా ఉండటంతో ప్రయాణం కష్టమైపోతోంది.వర్షాకాలంలో బురద,గుంతల వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు."ప్రభుత్వాలు మారుతున్నా రహదారులు మాత్రం అలాగే ఉన్నాయి.వెంటనే మరమ్మత్తులు చేయాలి,"అని ఎన్‌హెచ్‌ఆర్‌సి మండల అధ్యక్షుడు కాసుపాక శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టి సారించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఎన్.హెచ్.ఆర్.సి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి మండల నాయకులు మనోహర్,నారెడ్డి రాజశేఖర్,బాబులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో రహీంఖాన్ పేటలో ధర్నా..



**-రోడ్లు బాగు చేయాలని మోడల్ స్కూల్ విద్యార్థుల డిమాండ్...**

**ఇల్లంతకుంట,ఆగస్టు 23 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేటలో రోడ్ల దుస్థితిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు,గ్రామస్తులు కలిసి శనివారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు అక్కేం నాగరాజు మాట్లాడుతూ,"మండలంలోని రోడ్లు గుంతల మయంగా మారాయి.వర్షం పడితే పొలాలను తలపించేలా మారి,గుంతలు ఎక్కడున్నాయో కూడా గుర్తించడం కష్టంగా మారింది.నారెడ్డిపల్లె,తెనుగువనిపల్లె వంటి పలు గ్రామాల్లో ప్రజలు,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు"అని అన్నారు.ఆయన మరోమారు పేర్కొంటూ,"మోడల్ స్కూల్‌కు వచ్చే విద్యార్థులు ఆటోల్లో ప్రయాణించడానికి భయపడుతున్నారు.అనంతారం రహీంఖాన్ పేట రహదారి,అనంతారం బిక్కవాగు బ్రిడ్జి రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి.ఆటోలు,బస్సులు తరచూ రిపేర్లకు గురవుతున్నాయి.ఇటీవల ఈనెల 21 గురువారం రోజున సిరిసిల్ల డిపోకు చెందిన బస్సు ముందు చక్రాల స్టీరింగ్ రాడ్ ఊడిపోవడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి.అదృష్టవశాత్తూ పెద్ద ప్రమాదం జరగలేదు,కానీ రోడ్ల దుస్థితి ఇలాగే కొనసాగితే ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని"ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,మండల అధికారులు తక్షణమే స్పందించి రోడ్ల మరమ్మత్తులు చేపట్టకపోతే తీవ్ర ఉద్యమాలకు దిగుతామని ఆయన హెచ్చరించారు.ఈ ధర్నాలో మోడల్ స్కూల్ విద్యార్థులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం మహాదానం : నంగునూరి సత్యనారాయణ



**గజ్వేల్ ఆగస్టు 23 మన వార్త ప్రతినిధి**
నేత్ర దానం మహాదానం అని గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్ లయన్ నంగునూరి సత్యనారాయణ అన్నారు శనివారం నేతి నాగలక్ష్మి అకాల మరణం చెందారు ఈ విషయం తెలుసుకున్న లయన్ నంగునూరి సత్యనారాయణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లోక్ నేత్ర ట్రస్ట్, గజ్వేల్ కంటి హాస్పిటల్ సహకారంతో కీర్తి శేషులు నేతి నాగలక్ష్మి నేత్రాలు,సేకరించారు ఈ సందర్భంగా లయన్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ నేత్రదానం మహాదానమని మరణించిన వారి ఒకరి నేత్రాలు మరో నలుగురికి చూపు వచ్చే అవకాశం ఉ ంటుందని అన్నారు పుట్టిన వారికి మరణం తప్పదు అని నేత్ర దానం,అవయవ దానం మీద అందరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేష్,లయన్స్ క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం



**గజ్వేల్ ఆగస్టు 23 మన వార్త ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద శనివారం అమావాస్య సందర్భంగా కీర్తి శేషులు కొమురవెల్లి వీరమ్మ రామయ్య దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు శ్రీమతి కొమురవెల్లి,వీరేశం, కొమురవెల్లి రమేష్,కొమరవెల్లి సురేష్ మరియు వారి మనుమలు మనుమరాళ్ల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అమావాస్య అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్ నంగునూరి సత్యనారాయణ, మాట్లాడుతూ అన్నదానం మహాదానమని ప్రతి అమావాస్య రోజున అన్నదానం నిర్వహించడం జరుగుతుందని అమావాస్య రోజున అన్నదానం చేస్తే పితృదేవతలకు మోక్షం కలుగుతుందని పురాణాలు తెలుపుతున్నాయని దాదాపు 5 సంవత్సరాలుగా ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కొమురవెల్లి వీరేశం, రమేష్, సురేష్, ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల భద్రయ్య,గజ్వేల్ పట్టణ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ, దొంతుల సత్యనారాయణ, కైలాస ప్రశాంత్,దూబకుంట లక్ష్మణ్, శంకరయ్య, గందే సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## గజ్వేల్ లో ఘనంగా పొలాల అమావాస్య వేడుకలు



**–పోచమ్మ తల్లి ఆలయంలో భక్తుల సందడి...**
**గజ్వేల్ ఆగస్టు 23 మన వార్త ప్రతినిధి**
పొలాల అమావాస్య సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శనివారం పోచమ్మ ఆలయంలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు, పోచమ్మ తల్లిని దర్శించుకున్న ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల భద్రయ్య, ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ పట్టణ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ మాట్లాడుతూ అందరికీ పొలాల అమావాస్య శుభాకాంక్షలు తెలిపి అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని, గ్రామదేవతలను పూజిస్తే పుణ్యం లభిస్తుందని పొలాల అమావాస్య సందర్భంగా పోచమ్మ ఆలయంలో ఉదయం నుండి పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకుని విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అమ్మ దయతో సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని, అందరూ సుఖశాంతిశాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్,ఎర్రం ప్రకాశ్,నేతి లక్ష్మీ నరసయ్య, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ దేశబోయిని నర్సింలు కు ఘన సన్మానం



**గజ్వేల్ ఆగస్టు 23 మన వార్త ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి స్వగృహంలో వారిని శనివారం మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ దేశబోయిని నర్సింలు ఈ సందర్భంగా డాక్టర్ దేశ బోయిని నర్సింలు ఉస్మానియా యూనివర్సిటీ సోషయాలజీ డిపార్ట్మెంట్ లో డాక్టరేట్ పొందిన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు అనంతరం ఎన్ సీ రాజమౌళి మాట్లాడుతూ యువతకు ఆదర్శం రాష్ట్రపతి అవార్డు గ్రహీత,డాక్టర్ దేశబోయిని నర్సింలు అని, యువత సన్మార్గంలో నడవాలని ఉద్దేశంతో, ఎన్నో మంచి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామాల్లో యువతను చైతన్యపరిచే విధంగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న దేశ బోయిని నర్సింలు రాబోయే కాలంలో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సి సంతోష్, విష్ణువర్ధన్ రెడ్డి, ఉత్తనూరి సంపత్, దోమకొండ సతీష్, నరేందర్ రెడ్డి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద ఆడబిడ్డ పెళ్ళికి అండగా నిలిచి ఆర్థిక సాయం చేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి. ఆగస్టు 23 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంసుభాష్ నగర్ కాలనీతల్లితండ్రులు లేని నిరుపేద ఆడబిడ్డమహేశ్వరివివాహంసందర్భంగా అమ్మాయి కుటుంబ పరిస్థితినిస్థానికులద్వారాతెలుసుకున్న.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సీ.ఈ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డితనవంతుసహకారంగా 10,000ఆర్థిక సహకారం అందించి అండగా నిలిచారు.ఈ సందర్భంగా అమ్మాయి కుటుంబ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు గణేష్,శేఖర్,శ్రీను లతో పాటు ఝాన్సీ,గంగా. తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు ఒక వరం లాంటిది...



**–మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఎన్నం రాజేందర్ రెడ్డి...**
**నార్సింగి ఆగష్టు 23 (మన వార్త ప్రతినిధి)** నార్సింగ్ మండలంలోని పలువురు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఎ న్నం రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా 29వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నీది చెక్కులను ఆయన అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్యం చేసుకోవాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి డబ్బులు అందించడం జరుగుతుందని, సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం లాంటిదని ఆయన తెలిపారు, ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు చేయించుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి చెక్కులను అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో భాచి స్వామి,దొంతిస్వామి, తదితరులు పాల్గొన్నారు

## అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్నప్రసాదం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఆగస్టు 23 మన వార్త :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దాతల సహకారంతో అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం కన్యక పరమేశ్వరి రోడ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేస్తూ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అల్వాల్ సీఐ.ప్రశాంత్, ఎస్సై రాఘవేందర్ రెడ్డి హాజరై అన్నప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యకర్త బచ్చు నాగేశ్, అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మంచాల రవీందర్, ప్రధాన కార్యదర్శి జి. జగ్గయ్య, ఆయిత సత్యం, యువ వైస్ ప్రెసిడెంట్ దోమకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.సంఘ నాయకులు మాట్లాడుతూ, “అన్నదానం మహాదానం” అనే స్ఫూర్తితో ప్రతినెలా అమావాస్య సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

## విద్యానగర్ కాలనీ అభివృద్ధికోసం కృషి చేస్తా మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి రామ్ భూపాల్ రెడ్డి



**కల్వకుర్తి. ఆగస్టు 23 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ ఒకటో వార్డులో సి.సి.రోడ్లు.అండర్ గ్రౌండ్ డ్రైనేజ్.మురికి కాల్వ సమస్య లతోసతమతమవుతున్న కాలనీవాసులు ఇట్టి సమస్యను కాలనీ ప్రజలు బిజెపి నాయకులు రామ్ భూపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఒకటో వార్డ్ కాలనీ వారికోసం ఏ సహాయం చేయడానికి అయినాతనుసిద్ధంగాఉన్నాననిఇంతకుముందు కల్వకుర్తి చైర్మన్. స్థానిక ఎమ్మెల్యే. కమిషనర్. సమక్షంలో విద్యానగర్ ప్రధాన కాలనీ సమస్య కోసం సుమారు 50 నుండి 60 లక్షలు ఉన్న విలువైన స్థలాన్ని ఇస్తానని మాట ఇచ్చానని ఆ మాట ప్రకారం ఎప్పుడైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని ఇటీవల కురిసిన వర్షానికి కాలనీలలో వరద నీరు వచ్చి కాలనీ వాళ్ళు బయటికి వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందని అలాగే విపరీతమైన పిచ్చి చెట్లు ఉ ండడంవల్ల విష కీటకాలకు రావడంతో పాటు విష కీటకాలకు విద్యానగర్ కాలనీ నిలయంగా మారిందని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే అధికారులు స్పందించి తక్షణమే విద్యానగర్ కాలనీ వాసుల సమస్యనుపరిష్కరించాలనిఆయనకోరారు.కాలనీవాసులు మాట్లాడుతూ మురికి కాలువ లేక వరద నీళ్లు చేరి రెండు మూడు రోజులు ఇంట్లో నుండి బయటికి వెళ్లకుండా నరకం చూసామని స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు సమస్యను పరిష్కరిస్తామని ఇప్పటివరకు కూడా పరిష్కరించలేదని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి రామ్ భూపాల్ రెడ్డి ఎన్నో లక్షల రూపాయల స్థలాన్ని కాలనీ ప్రజల కొరకు ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తక్షణమే విద్యానగర్ కాలనీ సమస్యను పరిష్కరించాలనిపరిష్కరించకపోతేరాస్తారోకోధర్నాలుచేయడంజరుగుతుందనితెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యానగర్ కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా దానికి చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్...



**నార్సింగి ఆగష్టు 23 (మన వార్త ప్రతినిధి)**
నార్సింగ్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, నర్సంపల్లి గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులతో పాటు మందులు సిబ్బంది హాజరులను ఆయన పరిశీలించారు సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు, అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంచుకో ఆరోగ్య కేంద్రంలో మందుల కొరత లేకుండా చూడాలని సూచించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతవారం భారీ వర్షాలు కురిసేయని కురిసిన వర్షాలతో వైరల్ ఫీవర్ డెంగ్యూ, మలేరియా, లాంటి వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య సిబ్బందికి సూచించారు, ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని పాత టైర్లలో ఇతర సామాన్లలో నీరు విలువ లేకుండా చూసుకోవాలని అన్నారు, పంచాయతీ సిబ్బంది నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల లార్వాలను వ్యాప్తిని అరికట్టాలని ఆయిల్ బాల్స్ ను వేయాలని తెలిపారు, దోమల ద్వారా వ్యాపించే మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, తదితర వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు, నర్సంపల్లి లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులకు తాపీ మేస్త్రీలకు పలు సూచనలు తెలియజేశారు గ్రామానికి మంజూరు అయిన ఇల్లు, వాటికి వచ్చిన బిల్లుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సూచికను పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేయాలని కార్యదర్శి యాదగిరికి సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ గ్రేస్ బాయి, ఎంపీడీవో ఆనంద్, ఏపీవో రాజేశ్వర్గౌడ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, హౌసింగ్ ఏఈ రియాజ్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో భాగస్వామ్యం కాండి



**వేములవాడ ఆగస్టు 23(మన వార్త ప్రతినిధి)**
రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ఆదివారం 6 కోట్లతో రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపనప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చిన ప్రభుత్వ విప్రాజన్న భక్తులు వేములవాడ పట్టణ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వేములవాడ పట్టణంలో రోడ్డు వెడల్పు పనులకు ఆదివారం శంకుస్థాపన చేయడం జరుగుతుందని అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు..వారు మాట్లాడుతూ వేములవాడ పట్టణ ప్రజలు, రాజన్న భక్తులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు... రోడ్డు వెడల్పులో స్థలాలు కోల్పోయిన నిర్వాసితుల త్యాగం మరువలేనిదని వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తుందని వారికి ఇప్పటికే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించడం జరిగిందని తెలిపారు..రాజన్న ఆలయ అభివృద్ధి తో పాటు వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు.గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మిదిగా శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. మూలవాగులో గుడి చెరువులో మురికి నీరు కలవకుండా సుమారు తొమ్మిది కోట్లతో ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు.. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తామని రాజన్న భక్తులు ప్రజలు వేములవాడ పట్టణంలో దిగగానే ఒక ఆహ్లాదకరమైన వాతావరణం వారికి కనిపించేలా అభివృద్ధి చేస్తానని తెలిపారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, 10 సంవత్సరాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇల్లు నూతన రేషన్ కార్డుల మంజూరు సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామన్నారు..వేములవాడ పట్టణ పరిధిలో అడుగు స్థలం లేని సుమారు 144 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే మిగతా వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు.. ప్రజా ప్రభుత్వంలో కాగితాలకు అభివృద్ధి పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పనులను ప్రారంభం చేయడం జరుగుతుందని తెలిపారు.. వేములవాడ పట్టణ రాజన్న ఆలయ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

# స్వంత గూటికి తాజా మాజీ సర్పంచ్ దామరాంచ ప్రతాప్ రెడ్డి



**గజ్వేల్ ఆగస్టు 23 మన వార్త ప్రతినిధి**
గజ్వేల్ నియోజకవర్గం ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ తాజా మాజీ సర్పంచ్ దామరంచ ప్రతాప్ రెడ్డి ఇటీవల బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసినదే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆదేశాల మేరకు మేరకు స్థానిక గజ్వేల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ లోని మాజీ మంత్రి హరీష్ రావు నివాసంలో సమావేశమయ్యారు. సమావేశ అనంతరం మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,మాజీ మంత్రి హరీష్ రావు, గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి నాయకత్వంలో బి ఆర్ ఎస్ పార్టీలోనే కొనసాగుతనని, బి ఆర్ ఎస్ పార్టీ లక్ష్యాలను ముందుకు తీసుకపోయే దిశగా పార్టీని క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు

# వివేకానంద విద్యాలయంలో అంతరిక్ష దినోత్సవ వేడుకలు



**రామాయంపేట ఆగష్టు 23 (మన వార్తా ప్రతినిధి)**
రామాయంపేట మండల కేంద్రం లోని స్థానిక వివేకానంద విద్యాలయంలో జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన స్పేస్ సంబంధిత ప్రాజెక్టులు ప్రదర్శించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి శ్రీనివాస్ హాజరై ప్రాజెక్టులను పరిశీలించి, విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి ద్వారా సమాధానాలు రాబట్టారు, పాఠశాలలో ఏర్పాటుచేసిన మినీ ప్లాంటోరియంను వీక్షించి అభినందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంకుమార్ లు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ప్రాజెక్టులు తయారుచేసి విజయాలను సాధించాలన్నారు. ప్రతి సంవత్సరం అంతరిక్ష దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వైజ్ఞానిక ప్రదర్శనలకు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంప్రసాద్, రవికాంత్, జ్యోతిక, నీరజ, నిమిష, తదితరులు పాల్గొన్నారు.

# ఏటి నీళ్లతో ఆంజనేయ స్వామికి జలాభిషేకాలు



**– పంటలు సమృద్ధిగా పండాలని సుఖంగా ఉండాలని ప్రజలు మొక్కులు...**
**దేవరకద్ర,ఆగస్టు23(మన వార్త ప్రతినిధి)**
వనపర్తి జిల్లా మదనాపురం మండలం కరివేన గ్రామస్తులు శనివారం నాడు కృష్ణానది నీళ్లను తీసుకువచ్చి ఆంజనేయ స్వామి దేవాలయంలో జలాభిషేకాలు చేశారు.గ్రామంలోని ట్రాక్టర్లతో బిందెలకు జూరాల సమీపంలోని కృష్ణానది నీళ్ల తీసుకొచ్చి కృష్ణ జలాలతో అభిషేకం చేపట్టారు.పంటలు సమృద్ధిగా పండి,గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ మొక్కలు చెల్లించుకున్నారు.అత్యంత భక్తుశ్రద్ధలతో ట్రాక్టర్ల ర్యాలీ గుండా భజనలు నిర్వహించారు.మహిళలు బొడ్డెమ్మలతో,యువకులు నృత్యాలతో అలరించారు.గ్రామ నాయకులు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీపీఎస్ విధానంరద్దుచేయాలి: పిఆర్టియూ తెలంగాణ జిల్లాప్రధాన కార్యదర్శి సాయిరెడ్డి




**కల్వకుర్తి.ఆగస్టు 23 మన వార్త ప్రతినిధి**
సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఈ విధానాన్ని రద్దు చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వమేనని నాగర్ కర్నూల్ జిల్లా పిఆర్టియూ తెలంగాణ ప్రధాన కార్యదర్శి సాయిరెడ్డిఅన్నారు.పిఆర్టియూ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని నాగర్ కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయ అడ్మినిస్ట్రేట్ అధికారి చంద్రశేఖర్ కు శనివారం సాయంత్రం వినతి పత్రం అందజేశారు.అనంతరం సాయి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీపీఎస్ విధానం రద్దు చేసే అవకాశం వచ్చిన అప్పటి ప్రభుత్వం 2014 ఆగస్టు 23న జీవో నెంబర్ 28 ద్వారా సీపీఎస్ విధానంలో కొనసాగుతామని చెప్పడం బాధాకరమన్నారు. ఆగస్టు 23 సీపీఎస్ ఉద్యోగులకు చీకటి దినంగా పరిగణిస్తున్నామని అన్నారు.జీవో నెంబర్ 28 ని వెంటనే రద్దు చేయాలని నూతన రాష్ట్ర ఏర్పాటు తర్వాత మనకు ఉన్న అవకాశాన్నిగతప్రభుత్వంఉపయోగించుకోకపోవడంతో సిపిఎస్ రద్దు అవకాశాన్ని కోల్పోవడం జరిగింది కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వము జీవో 28 ని రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఓ పి ఎస్ అమలు చేయాలని నేటి శనివారం జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరము జిల్లాలోని మండల కేంద్రాలలో తహసీల్దార్లుకు అదేవిధంగా జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ అధికారికి సిపిఎస్ రద్దు చేయాలని వినతి పత్రాలు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయులు మరియు జిల్లా పిఆర్టియూ తెలంగాణ అధ్యక్షులు లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు కోరిన సమాచారాన్ని అందజేయాలి



**– రాష్ట్ర సమాచార కమిషనర్ పీవీ శ్రీనివాసరావు.......**
**– రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి......**
**– రాష్ట్ర సమాచార కమిషనర్ వైష్ణవి మెర్ల......**
**దేవరకద్ర,ఆగస్టు23(మన వార్త ప్రతినిధి)**
ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసాన్ని కల్పించి,పారదర్శక పాలన అందించేలా చేయడమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర సమాచార కమిషనర్ పీవీ శ్రీనివాసరావు అన్నారు.శనివారనాడు వనపర్తి జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం-2005పై పిఐఓ లు, ఏపీఐఓ లకు నిర్వహించిన అవగాహన సదస్సుకు రాష్ట్ర సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు,బోరెడ్డి అయోధ్య రెడ్డి,వైష్ణవి మేర్ల హాజరయ్యారు. జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న సమాచార కమిషనర్లకు అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పూల మొక్కలను బహుకరించి స్వాగతం పలికారు. అనంతరం వారు పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా అవగాహన సదస్సులో కమిషనర్ పీవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ... ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసాన్ని కల్పించి,పారదర్శక పాలన అందించేలా చేయడమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని అన్నారు.పౌర సమాజంలో అనేక వ్యక్తుల ఆలోచనల నుంచి పుట్టిందే ఈ సమాచార హక్కు చట్టం అని తెలిపారు.పి ఐ ఓ లు,ఏపీఐవోలు సమాచార హక్కు చట్టం అంటే తప్పించుకునే ధోరణిని వదిలేసి,ఈ చట్టాన్ని అర్థం చేసుకొని నిర్దిష్టంగా అమలు చేసి దేశంలోనే ఆర్టిఐ దరఖాస్తుల పరిష్కారంలో రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టేలా చేయాలని సూచించారు.పి ఐ ఓ స్థాయిలో దరఖాస్తులను పరిష్కరిస్తే పై స్థాయికి వచ్చే అవకాశం ఉండదని,తద్వారా పెండింగ్ దరఖాస్తులు ఉండే అవకాశం కూడా ఉండదని చెప్పారు.గత మూడున్నర ఎళ్ళుగా సమాచార కమిషనర్ల నియామకం లేకపోవడంతో చాలా అప్లికేషన్లు పెండింగ్ లో ఉన్నాయని వాటిని ఈ జిల్లాల పర్యటన ద్వారా అందరికీ అవగాహన కల్పించి, పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో పథకాలను సక్రమంగా అమలు చేసి,ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడంలో సమాచార హక్కు చట్టం పాత్ర కీలకమని తెలిపారు.సమాచార హక్కు చట్టం ప్రజలకు ప్రభుత్వం మీద విశ్వాసాన్ని కలుగజేస్తుందని,ప్రజలు కోరిన సమాచారాన్ని వారికి తెలియజేసే బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు.ప్రతికార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు, అందులో పి ఐ ఓ,ఏపీఐవో వివరాలు,అదేవిధంగా ప్రభుత్వ అధికారుల బాధ్యతలను తెలియజేసే 4(1)(బి) తప్పనిసరిగా ఉండాలని చెప్పారు.గత మూడున్నర ఏళ్లుగా రాష్ట్రంలో సమాచార కమిషన్ కు కమిషనర్ల నియామకం లేకపోవడంతో 18 వేల అప్పీళ్లు పెండింగ్ లో ఉన్నాయని,జిల్లాల పర్యటన ద్వారా వాటిలో ఇప్పటివరకు 3500 దరఖాస్తులు పరిష్కరించినట్లు తెలిపారు. ప్రజలు కోరిన సమాచారాన్ని వారికి తెలియజేస్తే వారికి మీ పట్ల ప్రభుత్వం పట్ల విశ్వాసం పెరుగుతుందని తెలియజేశారు. వైష్ణవి మెర్ల... మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని సకాలంలో అందజేయాల్సిన బాధ్యత పిఐఓల పైన ఉందని గుర్తు చేశారు.మొదటి 30 రోజుల్లో వారికి తప్పనిసరిగా రిప్లై ఇవ్వాలని ఆమె గుర్తు చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పెండింగ్లో ఉన్న ప్రతి సమాచార హక్కు దరఖాస్తును పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులకు సమాచారం ఇవ్వగలిగేలా ఉన్నప్పటికీ కొందరు ఇతరులకు బదిలీ చేస్తున్నారని, అలా అనవసరంగా బదిలీ చేయవద్దని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ సమాచార హక్కు చట్టానికి సంబంధించి వస్తున్న దరఖాస్తులను పరిష్కరించడంలో కమిషనర్లు సూచించిన ప్రకారం అనుసరించి దరఖాస్తులను పిఐఓ స్థాయిలోనే పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని అన్నారు.రాబోయే రోజుల్లో జిల్లాలో పెండింగ్ దరఖాస్తులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో అన్ని జిల్లా శాఖల అధికారులు, పి ఐ ఓ లు ఏపీఐవోలు,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన కాంగ్రెస్ నాయకులు...




**చేగుంట ఆగష్టు 23 (మన వార్తా ప్రతినిధి)** చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన మీర్ హబీబ్ అలీ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నందున ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవడంతో నేడు 60 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక కాంగ్రెస్ నాయకుడు అంకన్న గారి వెంకట గౌడ్ చేతుల మీదుగా లబ్ధిదారునికి అందజేశారు, ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం లాంటిదని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో వడియారం గ్రామానికి ఇప్పటివరకు 16 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయని చెక్కులు నందివడం జరిగిందని ఆయన తెలిపారు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లబ్ధిదారులకు చెక్కులు వచ్చేందుకు కృషి చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గీతా కార్మికుడు వెంకట గౌడ్, దుబ్బాక నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకుడు సాయికుమార్ గౌడ్, అంజయ్య, బాలయ్య, హరీష్, పెద్ద కృష్ణ, ఎల్లం, రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో పోలీసుల కవాతు...



**జమ్మికుంట, ఆగస్టు 23( మన వార్త (ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలో పోలీసులు కవాతు నిర్వహించారు.కరీంనగర్ సీపీ గౌస్ అలం ఆదేశాలమేరకు పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ సమక్షంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ , సాట్ తో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు.పట్టణ పోలీస్ స్టేషన్ నుండి ఈ కవాతు గాంధీ చౌరస్తా బస్టాండ్ ప్రధాన కూడల్ల మీదుగా కవాతు నిర్వహించి తిరిగి పొలిస్ స్టేషన్ కు చేరున్నారు. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ మాట్లాడుతూ గణేష్ నవరాత్రుల ఉత్సవాలు,దుర్గామాత నవరాత్రుల ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అలాగే రాబోయే ఎన్నికల దృష్ట్యా ఈ కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో ఎస్సై పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జోహార్ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి కి జోహార్ జోహార్



**-సురవరం సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్ట్ పార్టీకి, వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటు...**
**-సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్**

**నిజాంపేట్, ఆగష్టు23(మన వార్త ప్రతినిధి రాజు)**
ఒక తరం నిరంతరం కమ్యూనిజం కోసం పోరాడిన వ్యక్తి కమ్యూనిస్టు పార్టీ యోధుడు మార్స్ ఇజాన్ని ఆవహించిన గొప్ప మేధావి మరణం కమ్యూనిస్ట్ పార్టీకి, వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటు అని భారత కమ్యూనిస్ట్ పార్టీ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్బంగా వారు నిజాంపేట్ లో వారి ఫొటోకు పువ్వులమాల వేసి ఘనంగా జోహార్లు అర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతు కమ్యూనిస్టు సూత్రాలని పటించిన అనుభవశాలి నేటి తరం యువతకు మార్గదర్శకుడు కామ్రేడ్ సుధాకర్ రెడ్డి అని అన్నారు. నీ మాట నేటి తరానికి ఒక తూట అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా అలాగే సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి పని చేశారు అని అన్నారు. రెండుసార్లు ఉమ్మడి నల్గొండ ఎంపీగా చేసి నిరంతరం పేద ప్రజలకు కోసం సమసమాజ స్థాపన కోసం పోరాటం చేసిన యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిజానికి తీరని లోటు అని అన్నారు. వారి ఆశయాసాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని, విప్లవ వీరుడా అందుకో విప్లవ జోహార్లు అని అన్నారు . ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశీ యాదయ్య, టి.దస్తగిరి, శ్రీను, తరుణ్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి




**-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్......**
**-హనుమకొండ వరంగల్ జనగామ జిల్లాల కలెక్టర్లు, జీడబ్ల్యూఎంసి కమిషనర్, ఉన్నతాధికారుల తో సమావేశం....**

**హనుమకొండ ఆగస్ట్ 23(మనవార్త ప్రతినిధి):** ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ సమావేశ మందిరంలో వరంగల్ పోలీస్ కమిషనట్ పరిధిలోని హనుమకొండ,వరంగల్,జనగామ జిల్లాల కలెక్టర్లు,జి డబ్ల్యు ఎం సి కమిషనర్,సంబంధిత శాఖ అధికారులు గణేష్ ఉత్సవ కమిటీ, హిందూ ధర్మ పరిషత్,ముస్లిం మత పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు పోటీ తత్వంతో కాకుండా భక్తి భావంతో నిర్వహించాలని తెలిపారు. గణేష్ మండపాలకు విద్యుత్ శాఖ నుండి అనుమతులు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా గణేష్ మండళ్ల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. వాతావరణం కలుషితం కాకుండా ఉండేందుకు మట్టి వినాయకులు ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించాలని, నవరాత్రి ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించుకునేలా ఏర్పాట్లను చేసుకోవాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులను కోరారు. గత ఉత్సవాలు అనుభవాలు దృష్టిలో ఉంచుకొని ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించుకునే విధంగా ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసువారితో సహకరించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని గణేష్ నిమజ్జన ప్రదేశంలో ముఖ్యంగా చిన్న వడ్డేపల్లి,పద్మాక్షి టెంపుల్ మున్నగు వరంగల్ జిల్లా పరిధిలో 15,హనుమకొండ జిల్లా పరిధిలో 12,నిమజ్జన ప్రదేశాలలో వివిధ పనులు నిర్వహణకు గాను 18 లక్షలు రూపాయలు కేటాయించడం జరిగిందని,మూడు విడతల శానిటేషన్ తాగునీటి సౌకర్యం చెరువులో గుర్రపు డెక్కలను తొలగించడం సిబ్బందికి భోజన సౌకర్యం ఏర్పాటు, హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం విగ్రహాల నిమజ్జనానికి ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు క్రేన్లను తగినంత ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ వరంగల్ జనగామ జిల్లాల ఆదనపు కలెక్టర్లు,డీసీపీలు, ఏసీపీలు,గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు,ముస్లిం పెద్దలు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సిపిఎస్ ను రద్దుచేయాలని కోరుతూ తహసిల్దార్ కి వినతి పత్రం అందచేసిన తపస్ నాయకులు





**చేగుంట ఆగష్టు 23 (మన వార్తా ప్రతినిధి)** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు, చేగుంట మండలంలోని వివిధ పాఠశాలలో, సిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా తపస్ మండల అధ్యక్షుడు వెంకటేష్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ లు మాట్లాడుతూ నేటి ప్రభుత్వంమేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పాతపెన్షన్ పునరుద్ధరించాలని,కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలోనైనా సీపీఎస్ ఉద్యోగుల కష్టాలు తొలగి పోతాయని. సీపీఎస్ రద్దుచేసి పాతపెన్షన్ కల్పిస్తారనే ఉద్దేశంతో వేలాది మంది సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయు లు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం లో చురుకుగా పాల్గొన్నారని,నూతనంగా ఏర్పాటు చేయబడిన తెలంగాణ రాష్ట్రములో పాతపెన్షన్ అమలు చేస్తారా? లేక నూతన పెన్షన్ విధానంలోనే కొనసాగు తారా అంటూ అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఒక లేఖ రాసింది. కానీ, అప్పటి ప్రభుత్వం నూతన పెన్షన్ విధానంలోనే తాము కొనసాగుతామంటూ పిఎస్ఆర్డీఎతో ఒప్పందం చేసుకుందని, తెలంగాణలోని ఏ ఒక్క ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాన్ని కూడా సంప్ర దించకుండానే తెలంగాణ సీపీఎస్ ఉద్యోగులు నూతన పెన్షన్ విధానంలోనే కొనసాగుతారంటూ 2014 ఆగస్ట్ 23 న జీవో ఎం.ఎస్ నెం. 28 ఇచ్చి సీపీఎస్ ఉద్యోగులకు ఉరితాడు వేసింది అని,తెలంగాణ ఉద్యోగుల పాలిట శాపం గా మారిన జీవో నెం.28 రద్దుచేసి నేటి ప్రభుత్వం ను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, జిల్లా ఉపాధ్యక్షురాలు బాలిశెట్టి రేఖ, జిల్లా బాధ్యులు పట్లూరి యాదగిరి,మండల ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి కృష్ణమూర్తి, మండల ఉపాధ్యక్షురాలు అమరేశ్వరి, మండల బాధ్యులు రాధా, సంధ్యారాణి, మేముల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, రఘుపతి, పీసీ బక్కప్ప, రాజేశ్వర్, ధనుంజయ, షి రిగే శ్రీనివాస్, జగదీశ్వర్, భవాని, శారద, శ్రీవాణి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యపై మహిళలు నిరసన గ్రామ అధికారులు వెంటనే చర్య తీసుకుంటామని హామీ



**ఇల్లంతకుంట, ఆగస్టు 23 (మన వార్త ప్రతినిధి):** అనంతారం గ్రామంలోని సీతారాముల ఆలయం వాడకట్టు వద్ద ఉన్న బోరు ఐదు నెలలుగా పనిచేయకపోవడం వల్ల గ్రామ మహిళలు శనివారం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ"బోరు సరిగా పనిచేస్తే నీటి సమస్య ఉండేది కాదు. ఐదు నెలలుగా మేము తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. రోజువారీ పనులలో కూడా సమస్యలు ఎదుర్కొంటున్నాం" అని అన్నారు. స్థానిక గ్రామా అధికారులు,గ్రామ స్పెషల్ అధికారి ఎంపీడీవో శశికళ,గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి ని వివరణ కోరగా వెంటనే చర్యలు తీసుకుంటామని బోరును మరమ్మత్తు చేపిస్తామని గ్రామంలో ప్రజలు నీటి సమస్యతో బాధపడకుండా పరిష్కరిస్తామనిహొహామీ ఇచ్చారు.

## ఎస్ టి ఎస్ ఆహ్వానం మేరకు సింగపూర్ వెళ్ళనున్న సిరిసిల్ల ఎమ్మెల్యే




**రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 23 (మన వార్త)** తెలుగు సమాజం సింగపూర్ ఆధ్వర్యంలో 31-8-2025 ఆదివారము సింగపూర్ లో జరిగే 50 వ వార్షికోత్సవ మహోత్సవ ఆహ్వానానికి బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఐటీ మినిస్టర్, సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు సింగపూర్ రానున్నారని తెలుగు సమాజం అధ్యక్షులు బొమ్మ రెడ్డి శ్రీనివాస్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ, మా ఆహ్వానం మేరకు కేటీఆర్ వస్తున్నారని వారితో పాటుగా, వివిధ ఆర్టిస్టులు జబర్దస్త్ ఫోక్ సింగర్, సినిమా కథానాయకులు, తదితరులు ఈ వేడుకలో పాల్గొననున్నారని తెలిపారు. 50వ వార్షికోత్సవం విజయవంతం చేయాలని సింగపూరులో ఉంటున్న ప్రవాస భారతీయులకు చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,నగేష్ జ్యోతిశ్వర్ రెడ్డి,బోయిని సమ్మయ్య,అనిల్ కాశి, బైరి రవి, జిత్తు మహేష్, పెద్ది చంద్రశేఖర్ రెడ్డి,విజయ్,చెట్ల విక్రం, తదితరులు పాల్గొన్నారు.

## నల్లగుట్ట లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం గేట్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**-కెకెయం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్...**

**కుత్బుల్లాపూర్, ఆగష్టు23(మన వార్త ప్రతినిధి రాజు)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో నల్లగుట్ట లక్ష్మినరసింహ స్వామి ఆలయ కమిటీ సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈరోజు లిమాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మరియు కెకెయం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం గేట్ ను ప్రారంభించారు. అనంతరం అర్చకుల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నల్లగుట్ట లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం గేట్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉన్నదాన్నారు. రానున్న రోజుల్లో లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు..స్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, ఇంద్రసేన గుప్తా, కూన అంతయ్య గౌడ్, శంకర్ రెడ్డి, పెంటా రెడ్డి, ఆర్ బాలరాజ్, కోన రవీందర్ గౌడ్, యాదగిరి శ్రీరాములు, మహేందర్ రెడ్డి, యాం సాగర్, సంజీవరెడ్డి, బుచ్చిరెడ్డి, విద్యాసాగర్, నరసింహారెడ్డి, దాసరి నరసింహ, లక్ష్మణ్, కోన రాఘవేంద్ర గౌడ్, నాగిళ్ల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, టీవీ శ్రీనివాస్, లక్ష్మీనారాయణ రెడ్డి, దర్శన్ రెడ్డి, ప్రభు గౌడ్, సుజిత్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, సురేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన విద్యా బోధనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి



**-జిల్లాల కలెక్టర్లతో మంత్రి లక్ష్మణ్ కుమార్ సమీక్షా సమావేశం....**

**హనుమకొండ ఆగస్టు23(మనవార్త ప్రతినిధి):** రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ, సాధికారత శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. హనుమకొండ జిల్లా పర్యటన నిమిత్తం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి,గిరిజన సంక్షేమం,మైనారిటీల సంక్షేమం, వికలాంగులు, సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హనుమకొండ,వరంగల్ జిల్లాలలో ఉన్న సంక్షేమ,ఆశ్రమ గురుకుల పాఠశాలల వివరాలు అడిగి తెలుసుకున్నారు. హనుమకొండ వరంగల్ జిల్లాలో ఉన్న సాంఘిక, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖల గురుకుల పాఠశాలలు కళాశాలలు గురించిన వివరాలను జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్,డాక్టర్ సత్య శారద మంత్రికి వివరించారు. అనంతరం రాష్ట్ర మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న భోజన, వసతిలో జరుగుతున్న లోపాలను జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ చేసి సరి చేయాలని కలెక్టర్లకు తెలిపారు. ప్రతి గురుకుల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫిర్యాదులు పెట్టె క్రమం తప్పకుండా పరిశీలించాలని, ఫిర్యాదుల బాక్సులో వస్తున్న ఫిర్యాదులు వాటికి గల కారణాలను వెంటనే తెలుసుకొని పరిష్కార మార్గాలను చూడాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురుకుల,ఆశ్రమ పాఠశాలల అభివృద్ధితో పాటు విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టి అధిక నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి మెరుగైన ఫలితాలు అందించాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో వరంగల్ పశ్చిమ వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,కె ఆర్ నాగరాజు,హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి వివిధ గురుకులాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం మట్టికి అనుమతి ఇవ్వండి...



**–మెదక్ ఆర్డీవో రమాదేవిని కోరిన కాంగ్రెస్ నాయకులు..**

**చిన్న శంకరంపేట ఆగష్టు 23 (మన వార్త ప్రతినిధి)**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో భూభారతి కి సంబంధించిన దరఖాస్తులను మెదక్ ఆర్ డి ఓ రమాదేవి పరిశీలించారు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అవసరమైన మట్టి తరలింపు కోసం అనుమతి ఇవ్వాలని మెదక్ ఆర్ డి ఓ రమాదేవిని కాంగ్రెస్ నాయకులు కోరారు, శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో ఆర్డిఓ రమాదేవి సమీక్ష నిర్వహించారు, స్థానిక మాజీ సర్పంచ్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు బేస్మెంట్ నిర్మాణం పూర్తి చేసి మట్టి తరలింపు కోసం వేచి చూస్తున్నారని అధికారులు మట్టి తరలింపుకు అనుమతి ఇవ్వాలని ఆయన మెదక్ ఆర్డిఓ రమాదేవిని కోరారు, ఉన్నతాధికారుల సూచన తీసుకొని అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు ఆర్డీవో తెలిపారు, ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మాలతి డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాస్ తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయులు తమ విద్యా బోధన తీరును మెరుగు పరుచుకోవాలి...



**–జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ డాక్టర్ రాధా కిషన్....**

**చిన్న శంకరంపేట ఆగష్టు 23 (మన వార్తా ప్రతినిధి)**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బోధిస్తున్న ఉపాధ్యాయులు తమ బోధన తీరును మరింత మెరుగుపరచుకోవాలని జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్ కోరారు, శనివారం చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ఉపాధ్యాయుల బోధనను పరిశీలించారు, ఈ సందర్భంగా టిఎల్ఎం విధానంలో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు, విద్యార్థులకు త్వరగా అర్థం అయ్యే విధంగా విద్యాబోధన ఉండాలని సూచించారు, ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న భవిత కేంద్రాన్ని ఆయన పరిశీలించారు, విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు, ఈ సందర్భంగా స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డికి ఆయన పలుహెూసూచనలు చేశారు.

## వాహనాల తో ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తే చర్యలు తప్పవు




**–ఎస్ఐ కె వినయ్ కుమార్.......**

**జహీరాబాద్, ఆగష్టు 23 (మన వార్త):** తమ వాహనాలను దుకాణాల ముందు ఉన్నా రోడ్డు పై నిలిపి ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తే చట్టరీత్య చర్యలు తప్పవని జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ హెచ్చరించారు. దుకాణం యజమానులు కానీ, కొనుగోలుకు వచ్చిన ప్రజలు కానీ రోడ్డు పై వాహనాలు నిలుప కూడదని సూచించారు. పండ్ల వ్యాపారులు, తోపుడు బండ్లపై వ్యాపారం చేసే వారు తమ వస్తువులను రోడ్లపై పెడుతున్నారని, దీనితో పాదచారులు నడవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని, కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. పట్టణం లోని భవాని మందిర్ రోడ్డు నుండి బస్టాండు వరకు ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా డ్రైవ్ నిర్వహించి ట్రాఫిక్ సమస్య లేకుండా చేసి, 28 ఈ చాలన్స్ కేసులు నమోదు చేసి 20475/- ఇరువై వేల నాలుగు వందల డెబ్బై అయిదు రూపాయలు జరిమానా, 3 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించ రాదని, మద్యం సేవించి వాహనాలు నడప రాదని పేర్కొన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలిగించే వారిపై మోటర్ వెహికిల్ యాక్ట్ మరియు క్రిమినల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకో బడు నని హెచ్చరించారు.

# నిందితుడిని మా ముందుకు తీసుకురావాలి

మొదటి పేజీ తరువాత...

ఈ కేసులో పోలీసుల దర్యాప్తుపై పూర్తి నమ్మకం ఉందని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య అన్నారు. ఇలాఉండగా, ఈ ఉదయం హైదరాబాద్ కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ దగ్గర ఉద్రిక్తత నెలకొంది. పీఎస్ ఎదుట కూకట్‌పల్లిలో హత్యకు గురైన సహస్ర పేరెంట్స్, బంధువులు బైఠాయించారు. అసలైన దోషులను తప్పించారంటూ ఆరోపించారు. నిందితుడికి ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు. సహస్రని తల్లి రేణుక స్టేషన్ ఎదుట గుండెలవిసేలా రోధించారు. 'నా కూతుర్ని హత్య చేసినట్లు ఆ అబ్బాయిని హత్య చేయాలి. నా మీద, నా భర్త మీద ఎన్నో ఆరోపణలు చేశారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతుర్ని మేము చంపుకున్నామని నా మీద విమర్శలు చేశారు. నా కొడుకు ఆలోచన తీరు మారింది. ఒక్క బ్యాట్ కోసం ఇంత దారుణానికి ఒడిగడతాడా. మొబైల్ తీసుకొచ్చినప్పుడే తల్లిదండ్రులు పరిశీలించి ఉంటే ఈ రోజు నా కూతురికిలా అయ్యేదికాదు. అక్కను చంపిన వాడిని నేను చంపుతాను అంటూ నా కొడుకు మాట్లాడుతున్నాడు. ఈ విషయంలో మైనర్ అబ్బాయి తల్లిదండ్రుల పాత్ర కూడా ఉంది. మాకు న్యాయం జరగాలి.. నిందితుడిని మా ముందుకు తీసుకురావాలి.' అని సహస్రని తల్లి వాపోయింది. ఇలా ఉంటే, సహస్ర తండ్రి కృష్ణ సంచలన ఆరోపణలు చేశారు. 'క్రికెట్ బ్యాట్ కోసం కాదు, ఇంట్లోని డబ్బు కోసమే బాలుడు వచ్చాడు. సహస్ర హత్య వెనుక బాలుడి తల్లిదండ్రుల ప్రమేయం ఉంది. న్యాయం జరగకపోతే పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటాం. కేసును పోలీసులు తప్పుదోవ పట్టిస్తున్నట్టు అనుమానం ఉంది. పోలీసులు మరోసారి దర్యాప్తు చేయాలి' అని సహస్ర తండ్రి కృష్ణ డిమాండ్ చేశారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యల పరిష్కారానికి రెండు నెలల్లో చర్యలు తీసుకోవాలి ఈటల రాజేందర్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఆగస్టు 23 మన వార్త :** మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ శనివారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యలపై ఆయన సుదీర్ఘంగా చర్చించి పలు వినతి పత్రాలను మంత్రికి అందజేశారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన ఈటల రాజేందర్ మాట్లాడుతూ,డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు విసిరి వేసినట్టు దూర ప్రాంతాల్లో కట్టారు. కేటాయింపులు సరిగా జరగలేదు. కరెంటు, రోడ్లు, డ్రైనేజీలు, లిఫ్టులు లాంటి మౌలిక సదుపాయాలు లేక ఇళ్లలో నివాసం ఉండటం కష్టంగా మారింది. ఈ సమస్యలను రెండు నెలల్లో పరిష్కరించాలని మంత్రిని కోరాను" అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను తీసుకోకుండా ఇళ్ల కేటాయింపులు జరిపారని ఆయన విమర్శించారు. నిజమైన పేదలకు, ఇల్లు లేని వారికి మాత్రమే ఇళ్లు ఇవ్వాలని, పైరవీలకు అవకాశమివ్వవద్దని కోరినట్లు తెలిపారు. బస్తీల్లో నివసించే వారికి వారి జీవనోపాధి దెబ్బతినకుండా అక్కడే ఇళ్లు కట్టాలని సూచించగా, మంత్రివర్యులు దీనిపై సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. హుజురాబాద్‌లో నిర్మించిన ఇళ్లు కేటాయించకపోవడం వల్ల నష్టం జరుగుతోందని, వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించి పేదవారికి ఇళ్లు కేటాయించాలని కోరారు. అలాగే సిమెంట్, ఇనుము, ఇసుక, మేస్త్రీల ధరలు పెరిగినందున ఐదు లక్షల్లో ఇల్లు కట్టడం సాధ్యం కాదని, నిబంధనలను సడలించి సాయం అందించాలని అభ్యర్థించారు. జవహర్‌నగర్ భూములు ప్రభుత్వానికి సంబంధం లేనివని, అవి ఆర్మీ భూములని ఆయన స్పష్టం చేశారు. పేదలు ఇళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నారని, రెవెన్యూ అధికారులు బ్రోకర్లు కలసి అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. మల్కాజిగిరి జిల్లా డి ఆర్ సి సమావేశం ఒకటిన్నర సంవత్సరం నుండి జరగలేదని, వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. యూరియా కొరతపై మాట్లాడుతూ ఈటల రాజేందర్, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుగానే స్టాక్ నిల్వ చేసుకోవాలి. కేంద్రంపై నెపం నెట్టడం సరైంది కాదు. రైతులకు యూరియా అందించడమే ముఖ్యమని అన్నారు. భారతీయ జనతా పార్టీ ఎంపీలు తెలంగాణ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తారని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రాల అభివృద్ధిలోనే దేశ అభివృద్ధి ఉంది అన్నది ప్రధాని నరేంద్ర మోడీ సిద్ధాంతమని పేర్కొన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ కు వినతిపత్రం అందజేసిన తపస్



**చిన్న శంకరంపేట ఆగష్టు 23 (మన వార్తా ప్రతినిధి)**

ఉద్యోగ ఉపాధ్యాయుల సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ మాలతికి వినతి పత్రాలు అందజేశారు, శనివారం చిన్న శంకరంపేట మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో నల్ల బ్యాడ్జీలను ధరించి ఉపాధ్యాయులు ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా తపస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారి డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీహరి, మహేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన కాంగ్రెస్ నాయకులు...



**రామాయంపేట ఆగష్టు 23 (మన వార్త ప్రతినిధి)**

రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన సంజీవరెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 28 వేల రూపాయల చెక్కును కాంగ్రెస్ నాయకులు అందజేశారు, ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు వచ్చేందుకు కృషి చేసిన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మామిడి సిద్ధిరాములు, గ్రామ అధ్యక్షులు గడ్డం సురేష్, పిఎసిఎస్ డైరెక్టర్ మైపాల్ రెడ్డి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్, తదితరులు పాల్గొన్నారు

## బాంబు నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ బృందాల తో తనిఖీలు చేపట్టిన పోలీసులు....




**నిజాంపేట ఆగష్టు 23(మన వార్త ప్రతినిధి)**

నిజాంపేట మండల కేంద్రంలో శనివారం పలు దుకాణాలలో డాగ్ స్క్వాడ్ , బాంబు స్పాట్ బృందాలతో స్థానిక ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాంబు స్క్వాడ్, నార్కోటిక్ డాగ్, స్క్వాడ్ బృందాలతో తనిఖీలు చేపట్టామన్నారు. గ్రామాలలో గంజాయి మాదకద్రవ్యాలు మత్తు పదార్థాల రవాణా ను అరికట్టేందుకు తనిఖీలు నిర్వహించామన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మినట్లయితే అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాల నిర్మూలనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మురళీధర్, కానిస్టేబుల్ అశోక్, రమేష్, బాంబు స్క్వాడ్ అధికారులు పాల్గొన్నారు.

# ఆలయంలో డ్రైడే కార్యక్రమం...




**నిజాంపేట ఆగష్టు 23 (మన వార్త ప్రతినిధి)**

నిజాంపేట మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో శనివారం వినాయక ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయంలో నీటి తొట్టిలను శుభ్రం చేసి ఆలయంలోని చెత్తాచెదారాన్ని తొలగించారు. గ్రామంలో ఆలయాన్ని ప్రతివారం శుద్ధి చేసుకున్నట్లయితే భక్తితోపాటు గ్రామ అభివృద్ధికి తోడ్పడుతామన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామాభివృద్ధికి మీ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, నాయిని లక్ష్మణ్, పంపరి శివకుమార్, చంద్రకాంత్ గౌడ్, కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

# భలే ఇరకాటం వచ్చిందోయ్



సెప్టెంబర్ 5 విడుదల కావాల్సిన మిరాయ్ వాయిదా పడటం ఖాయమేనని విశ్వసనీయ సమాచారం. ఇప్పటిదాకా ప్రమోషన్లు పూర్తి స్థాయిలో మొదలు పెట్టకపోవడం, ఫెడరేషన్ సమ్మె వల్ల బ్యాలన్స్ ఉన్న ముఖ్యమైన పనులు ఆగిపోవడం ఫైనల్ కట్ ని ఆలస్యం చేస్తున్నాయని ఇన్ సైడ్ టాక్. ఇప్పటికిప్పుడు అవన్నీ పూర్తి చేసుకుని పది రోజుల్లో సిద్ధం చేయడం జరగని పనని భావించడంతో వాయిదా వైపే మొగ్గు చూపుతున్నట్టు తెలిసింది. ఇది చూచాయగా తెలిసిన మరుక్షణం సోషల్ మీడియా స్టార్ మౌళి హీరోగా రూపొందిన లిటిల్ హార్ట్స్ సెప్టెంబర్ 5 వచ్చేందుకు రెడీ అవుతోందట. అనౌన్స్ మెంట్ ఏ నిమిషమైనా రావొచ్చు. ఇప్పుడు మిరాయ్ చేతిలో ఉన్నది సెప్టెంబర్ 12 ఒకటే. అక్కడేమో బెల్లంకొండ సాయిశ్రీనివాస్ కిష్కిందపురి ఉంది. దానితో కాంపిటేషన్ గురించి టెన్షన్ అక్కర్లేదు కానీ ముందైతే నిర్ణయం తీసుకుంటే వాళ్ళు వెనక్కు తగ్గడమో లేదా బయ్యర్లు థియేటర్ల సర్దుబాటు గురించి మాట్లాడుకోవడమో చేయొచ్చు. మాస్ జాతర ఎలాగూ వచ్చే సూచనలు లేవు కాబట్టి ఆ డేట్ సేఫ్ అవుతుంది. సెప్టెంబర్ 25 ఓజి ఉంటుంది. దానితో ఢీ కొట్టడం ఎంత మాత్రం సేఫ్ కాదు. అసలు మిరాయ్ నిర్మాత టిజి విశ్వ ప్రసాదే దానికి ఒప్పుకోరు. లేదంటే అక్టోబర్ కు వెళ్లడం తప్ప మిరాయ్ కు మరో ఆప్షన్ ఉండదు. ఇదో పెద్ద సస్పెన్స్ గా మారిపోయింది. హనుమాన్ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని చేసిన సినిమా కావడంతో తేజ సజ్జకు మిరాయ్ సోలో రిలీజ్ చాలా కీలకం. హనుమాన్ టైంలో సంక్రాంతి సీజన్ కాబట్టి మహేష్ బాబు, నాగార్జున, వెంకటేష్ ను తట్టుకుని కంటెంట్ బలంతో గెలిచాడు. ప్రతిసారి పరిస్థితులు అంత సానుకూలంగా ఉండవు.

# పాకిస్థాన్ అభిమానిపై

## ఆగ్రహం వ్యక్తం చేసిన రింకూ సింగ్




టీమిండియా యువ సంచలనం రింకూ సింగ్, ఓ పాకిస్థాన్ అభిమానిపై తాను ప్రదర్శించిన ఆగ్రహానికి గల అసలు కారణాన్ని తాజాగా వెల్లడించాడు. కేవలం వైరల్ కంటెంట్ సృష్టించాలనే దురుద్దేశంతోనే ఆ అభిమాని తమను రెచ్చగొట్టేలా ప్రశ్నలు అడిగాడని, అందుకే తాను తీవ్రంగా స్పందించాల్సి వచ్చిందని స్పష్టం చేశాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో అప్పట్లో సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టగా, దాని వెనుక ఉన్న పూర్తి విషయాన్ని రింకూ ఇప్పుడు వివరించాడు. 2024లో భారత జట్టు దక్షిణాఫ్రికాలో పర్యటించినప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది. రింకూ సింగ్, సూర్యకుమార్ యాదవ్‌లను కలిసిన ఓ పాకిస్థాన్ అభిమాని, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టు పాకిస్థాన్‌లో ఎందుకు పర్యటించడం లేదని ప్రశ్నించాడు. ఆ సమయంలో అతడు తన కెమెరాను ఆన్‌లో ఉంచి వారి స్పందనను రహస్యంగా రికార్డ్ చేయడానికి ప్రయత్నించాడు. ఈ విషయాన్ని గమనించిన సూర్యకుమార్ చిరునవ్వుతో ఆ ప్రశ్నను దాటవేయగా, రింకూ సింగ్ మాత్రం తీవ్రంగా స్పందించాడు. "వీడియో బంద్ కరో ఆప్ దయచేసి కెమెరా ఆపండి అంటూ అభిమానిని గట్టిగా హెచ్చరించాడు. ఇటీవల ఓ క్రీడా ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ ఘటనపై రింకూ మాట్లాడుతూ.. "ఆ వ్యక్తి మా దగ్గరికి వచ్చి కెమెరా ఆన్ చేసి వింత ప్రశ్నలు అడగడం ప్రారంభించాడు. మా నుంచి ఏదో ఒక స్పందన రాబట్టి, దాన్ని వైరల్ చేయాలన్నదే అతని ఉద్దేశం. అది గమనించి నాకు చాలా కోపం వచ్చింది. అందుకే వెంటనే కెమెరా ఆపమని చెప్పాను. చివరికి మా మాట విని అతను రికార్డింగ్ ఆపేశాడు" అని వివరించాడు. భారత్, పాకిస్థాన్ మధ్య రాజకీయ ఉద్రిక్తతల కారణంగా 2013 నుంచి ద్వైపాక్షిక సిరీస్‌లు జరగడం లేదు. 2006 తర్వాత టీమిండియా పాకిస్థాన్‌లో పర్యటించలేదు. ఈ నేపథ్యంలో, సెప్టెంబర్ 9 నుంచి యూఏఈలో ప్రారంభం కానున్న ఆసియా కప్ 2025లో ఈ రెండు జట్లు ఒకే గ్రూపులో ఉన్నాయి. సెప్టెంబర్ 14న జరిగే తొలి మ్యాచ్‌తో పాటు, టోర్నీలో ఫైనల్ వరకు ఇరు జట్లు ప్రయాణిస్తే మూడుసార్లు తలపడే అవకాశం ఉంది.

# పూజా హెగ్డేకు మళ్లీ నిరాశేనా?



పూజా హెగ్డే బేసిగ్గా బాలీవుడ్ హీరోయిన్ అయినా.. ఆమెకు స్టార్ ఇమేజ్ వచ్చింది, పెద్ద పెద్ద సినిమాలు చేసింది తెలుగులోనే. కెరీర్ ఆరంభంలో చేసిన ముకుంద, ఒక లైలా కోసం లాంటి చిత్రాలు నిరాశపరిచినా.. 'దువ్వాడ జగన్నాథం'తో బ్రేక్ అందుకున్న ఆమె.. చూస్తుండగానే పెద్ద రేంజికి ఎదిగిపోయింది. అరవింద సమేత, మహర్షి, అల వైకుంఠపురములో లాంటి ఘనవిజయాలతో ఆమె దూసుకెళ్లింది. కానీ ఆమె ప్రైమ్ ఎక్కువ కాలం కొనసాగలేదు. వరుస ఫ్లాపులు ఆమెను వెనక్కి లాగేశాయి. ఎంత వేగంగా పైకి ఎదిగిందో.. అంతే వేగంగా కింద పడిపోయింది. రెండేళ్లకు పైగా తెలుగులో ఆమెకు సినిమానే లేని పరిస్థితి తలెత్తింది. 'గుంటూరు కారం' నుంచి తప్పించాక.. తెలుగులో ఇంకో అవకాశమే అందుకోలేకపోయింది పూజా. తన రీఎంట్రీ మూవీ గురించి వార్తలు వస్తున్నాయి కానీ.. అవేవీ నిజం కావడం లేదు. ఇటీవల పూజా సైతం తన టాలీవుడ్ రీఎంట్రీ గురించి మాట్లాడింది. తాను ఓ సినిమాకు సంతకం చేసినట్లు చెప్పింది. దుల్కర్ సల్మాన్ హీరోగా రవి నేలకుడితి అనే కొత్త దర్శకుడు సుధాకర్ చెరుకూరి నిర్మాణంలో చేయబోయే సినిమాలో పూజా నటించబోతున్నట్లు వార్తలు వచ్చాయి. దాని గురించి ఇక అధికారిక ప్రకటన రావడమే తరువాయి అనుకున్నారు. కానీ ఇప్పుడు ఉన్నట్లుండి కథ అడ్డం తిరిగింది. ఈ చిత్రంలో పూజా నటించట్లేదు. ఆమె స్థానంలోకి శ్రుతి హాసన్ రానుంది అనే వార్తలు రావడం గమనార్హం. తాను ఈ సినిమాలో నటిస్తున్న విషయాన్ని శ్రుతి ఒక ఇంటర్వ్యూలో బయటపెట్టింది. అంటే.. పూజా దీన్నుంచి తప్పుకున్నట్లే. అలా కాకుండా ఇద్దరు నటించనున్నారా అనే కోణంలో కూడా రూమర్స్ వస్తున్నాయి కానీ అధికారిక ప్రకటన వచ్చేవరకు నమ్మలేం.


# రామ్ ఎంచుకున్నది మంచి డేటేనా



నిన్న 'ఆంధ్రకింగ్ తాలూకా' రిలీజ్ డేట్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. నవంబర్ 28 థియేటర్లలో అడుగు పెడుతున్నట్టు ప్రకటించారు. నిజానికి దసరా లేదా దీపావళికి వస్తుందని ఫ్యాన్స్ ఆశలు పెట్టుకున్నారు. కానీ అవి నెరవేరలేదు. పండగలకు విపరీతమైన పోటీ ఉంది. ప్యాన్ ఇండియా మూవీస్ క్యూ కట్టి ఉన్నాయి. వాటి మధ్యలో వస్తే అనవసరంగా నలిగినట్టు అవుతుంది. అందుకే సేఫ్ ఆప్షన్ ఎంచుకున్నారు. అయితే సరిగ్గా వారం తర్వాత డిసెంబర్ 5 రాజా సాబ్ ఉందనే టెన్షన్ రామ్ అభిమానుల్లో లేకపోలేదు. కానీ అది సంక్రాంతికి వెళు ందని నిర్మాతతో సహా అన్ని వర్గాలు సంకేతాలు ఇవ్వడంతో రూట్ క్లియరయ్యింది. ఇప్పుడు ఖాళీ అవుతున్న డిసెంబర్ 5ని అఖండ 2 వాడుకుంటుందనేది ఇండస్ట్రీలో ఓపెన్ గా వినిపిస్తున్న టాక్. కానీ అసలు సెప్టెంబర్ 25 నుంచి తప్పుకున్నట్టు ఇప్పటిదాకా ప్రొడక్షన్ హౌస్ నుంచి ఎలాంటి కన్ఫర్మేషన్ లేదు. అదే తేదీకి వస్తున్న ఓజి పబ్లిసిటీ ఇంకా వేగమందుకోలేదు. సో నిర్ణయాలు ఏ క్షణంలో ఎలా ఉండబోతున్నాయో అంతు చిక్కడం లేదు. అందుకే ఈ గొడవంతా లేకుండా శుభ్రంగా నవంబర్ 28కి వెళ్లిపోవడం అత్యుత్తమ నిర్ణయం. పోనీ ఇంకా ఆగుదామా అంటే క్రిస్మస్ నుంచి సంక్రాంతి దాకా సీజన్ మొత్తం ప్యాకైపోయింది. ఎక్కడా ఖాళీ లేదు. సో రామ్ ఎంచుకున్నది బెస్ట్ ఆప్షనే. ఇంకొంచెం కీలక భాగం పెండింగ్ ఉన్న ఆంధ్రకింగ్ తాలూకాలో ఉపేంద్ర నిజ జీవిత హీరో పాత్రనే పోషిస్తుండగా అతన్ని విపరీతంగా ఆరాధించే వీర ఫ్యాన్ గా రామ్ సరికొత్తగా కనిపించబోతున్నాడు. ఇప్పటికే ఒక పాట చార్ట్ బస్టర్ అయ్యింది. వివేక్ మెర్విన్ కంపోజ్ చేసిన ట్యూన్ కి మ్యూజిక్ లవర్స్ నుంచి మంచి స్పందన దక్కింది.

# దుమ్ము రేపిన ఎంగిడి..

## ప్రపంచ ఛాంపియన్లను ఢమాల్ చేసిన సౌతాఫ్రికా



వన్డేల్లో ప్రపంచ ఛాంపియన్‌గా ఉన్న ఆస్ట్రేలియాకు సౌతాఫ్రికా నుంచి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆసీస్‌ను వారి సొంత గడ్డపై చిత్తుగా ఓడించిన ప్రొటీస్ జట్టు, మూడు వన్డేల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0 తేడాతో సొంతం చేసుకుంది. ఇది సౌతాఫ్రికా చేతిలో ఆస్ట్రేలియాకు వరుసగా ఐదో ద్వైపాక్షిక వన్డే సిరీస్ పరాజయం కావడం విశేషం. గతంలోనూ 2016 (5-0), 2018 (2-1), 2019 (3-0), 2023 (3-2)లో సౌతాఫ్రికా చేతిలో ఆసీస్ ఓటమిని చవిచూసింది. పైగా ఇది ఆసీస్‌కు వరుసగా మూడో వన్డే సిరీస్ ఓటమి. అంతకు ముందు వారు శ్రీలంక, పాకిస్తాన్ వంటి comparatively చిన్న జట్ల చేతిలో కూడా సిరీస్‌ను కోల్పోయారు. ఆగస్ట్ 22న మెక్‌కే వేదికగా జరిగిన రెండో వన్డేలో సౌతాఫ్రికా ఆసీస్‌పై 84 పరుగుల తేడాతో గెలుపొందింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా జట్టు 49.1 ఓవర్లలో 277 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ మాథ్యూ బ్రీట్జ్కే (88) అద్భుతంగా ఆడగా, మిడిల్ ఆర్డర్‌లో ట్రిస్టన్ స్టబ్స్ (74) కూడా బలమైన ఇన్నింగ్స్ ఆడాడు. టోనీ డి జోర్జి (38), ముల్డర్ (26), కేశవ్ మహారాజ్ (22 నాటౌట్) చిన్నపాటి స్కోర్లు సాధించగా, మిగిలిన బ్యాటర్లు పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. ఆస్ట్రేలియా బౌలర్లలో ఆడమ్ జంపా 3 వికెట్లు పడగొట్టాడు. బార్ట్‌లెట్, నాథన్ ఎల్లిస్, లబూషేన్ తలో రెండు వికెట్లు, హాజిల్‌వుడ్ ఒక్క వికెట్ తీశారు. 278 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా జట్టు, లుంగి ఎంగిడి (8.4 ఓవర్లు, 42 పరుగులు, 5 వికెట్లు) విజృంభణకు తట్టుకోలేక 193 పరుగులకే ఆలౌటైంది. ఎంగిడికి బర్గర్ (2 వికెట్లు), ముత్తుసామి (2 వికెట్లు), ముల్డర్ (1 వికెట్) అద్భుత సహకారం అందించారు. జోష్ ఇంగ్లిస్ (87) ఒక్కడే పోరాడుతూ ఆసీస్‌కు ఆశ కలిగించాడు. కానీ మిగిలిన బ్యాటర్లు ఒక్కరూ కనీస స్థాయిలోనూ నిలబడలేకపోయారు. కెమరూన్ గ్రీన్ (35) తప్ప మిగతా వారంతా డబుల్ డిజిట్‌ను చేరకుండానే వెనుదిరిగారు. హెడ్ (6), మార్ష్ (18), లబూషేన్ (1), క్యారీ (13), హార్డీ (10), బార్ట్‌లెట్ (8), ఎల్లిస్ (3), జంపా (3) పూర్తిగా విఫలమయ్యారు. ఈ సిరీస్‌లో మొదటి వన్డేలోనూ ఆసీస్ ఘోర పరాజయాన్ని చవిచూసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మిగిలిన చివరి వన్డే కేవలం నామమాత్రపు మ్యాచ్‌గానే మిగిలింది. ఆ మ్యాచ్ ఆగస్ట్ 24న ఇదే వేదికగా జరగనుంది. ఇది గుర్తుంచుకోవాల్సిన విషయం ఏంటంటే, ఈ వన్డే సిరీస్‌కు ముందు జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఆస్ట్రేలియా 2-1 తేడాతో గెలుచుకుంది. కానీ వన్డేల్లో మాత్రం పూర్తిగా ప్రొటీస్ ఆధిపత్యమే నడిచింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

## ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ముళ్లపొదలు...




**నిజాంపేట ఆగష్టు 23 (మన వార్త ప్రతినిధి)** నిజాంపేట మండల కేంద్రంలో ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ముళ్ళపొదలు ఉండడం వల్ల ఎప్పుడు ఎలా ప్రమాదం సంభవిస్తుందో అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ పొదల వల్ల మూగజీవాలు గొర్రెలు వంటివి ట్రాన్స్ఫార్మర్ దగ్గరికి వెళ్లి విద్యుత్ షాక్ తగిలి చనిపోయే ప్రమాదం ఉంది. ఇకనైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ముళ్ళ పొదలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు



**గంభీరావుపేట. ఆగస్టు 23 మన వార్త ప్రతినిధి** ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి ఎస్సై రమాకాంత్.రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై రమాకాంత్ అన్నారు. శనివారం మండలంలోని రెడ్డి సంఘం లో గణేష్ మండప నిర్వాహకులకు ఎస్సై రమాకాంత్ గణేష్ నవరాత్రి ఉత్సవాల గురించి విధి నిర్వహణలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద సీసీ కెమెరాలు అమర్చుకోవాలని, మండపంలో డిజే సౌండ్లతో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. వినాయకుని నిమజ్జన శోభాయాత్ర రోజున శాంతియుత వాతావరణంలో నిమర్జనం చేసుకోవాలని. నిమజ్జనం రోజున ఉదయం నుండే గణేష్ శోభాయాత్ర నిర్వహించుకోవాలని సూచించారు.తొమ్మిది రోజులపాటు జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల పోలీస్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని మండల ప్రజలు మండప నిర్వాహకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమాకాంత్ ఆర్ఐ సత్యం సెస్ ఏ ఈ ఆనంద్ కుమార్ గణేష్ మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.


## బ్లడ్ బ్యాంకు ను ప్రారంభించిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య




**మొయినాబాద్ ఆగష్టు 23:(మన వార్త ప్రతినిధి )** మొయినాబాద్ మున్సిపాలిటీ లోని చిలుకూరు వార్డ్ లో ఉన్న బ్రహ్మకుమారీస్ సంస్థ లో నూతనంగా ఏర్పాటు చేసిన బ్లడ్ బ్యాంకును చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభిచారు ఈ కార్యక్రమంలో షాబాద్ దర్శన్ చేవెళ్ల నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఉచితంగా

# మట్టి వినాయకుల పంపిణీ



- రేపటి నుంచి ఉచితంగా పంపిణీ చేయనున్న హెచ్ఎండీఏ...
- లక్ష మట్టి విగ్రహాలను ఈ నెల 24 నుంచి 26 వరకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడి...

పర్యావరణ హితమైన ఎకో వినాయక ప్రతిమల పంపిణీకి హెచ్ఎండీఏ సన్నద్ధమైంది. జల వనరుల సంరక్షణ, కాలుష్య నియంత్రణ లక్ష్యంగా 2017 సంవత్సరం నుంచి ఈ కార్యక్రమాన్ని చేపడుతూ ఉచితంగా అందిస్తోంది. సుమారు లక్ష మట్టి విగ్రహాలను ఈ నెల 24 నుంచి 26 వరకు పంపిణీ చేయనున్నట్లు హెచ్ఎండీఏ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది.

శిల్పారామం (హైటెక్ సిటీ), మెట్రో క్యాష్ అండ్ క్యారీ (కూకట్‌పల్లి), శిల్పారామం (ఉప్పల్), ఆరోగ్యశ్రీ కార్యాలయం, సైలెంట్ వ్యాలీ హిల్స్ (జూబ్లీహిల్స్), ఐఏఎస్ క్వార్టర్స్, రోడ్డు నంబరు 10 (బంజారాహిల్స్), కేబీఆర్ పార్కు ప్రవేశ ద్వారం, హిందూ పత్రిక కార్యాలయం, ట్యాంక్, సచివాలయం, ఎన్‌టీఆర్ గార్డెన్, ప్రియదర్శిని పార్కు (సరూర్‌నగర్), రాజీవ్‌గాంధీ పార్కు (వనస్థలిపురం), కుందన్‌బాగ్, ఐఏస్ కాలనీ (బేగంపేట), దుర్గంచెరువు పార్కు ప్రవేశద్వారం, వేదిక్‌ధర్మ ప్రకాశ్ స్కూల్ (పాతబస్తీ), గ్రీన్‌ల్యాండ్స్ (బేగంపేట), ప్రెస్‌క్లబ్ (సోమాజిగూడ), ఎల్లమ్మ దేవాలయం (బల్కంపేట), టూప్స్ రెస్టారెంట్ (జూబ్లీహిల్స్), పెద్దమ్మ టెంపుల్(జూబ్లీహిల్స్), రైతు బజార్ (మెహిదీపట్నం), గణేశ్ టెంపుల్ (సికింద్రాబాద్), హెచ్ఎండీఏ కార్యాలయం (అమీర్‌పేట), భారతీయ విద్యాభవన్ (సైనిక్‌పురి), వాయుపురి రీక్రేషన్ సెంటర్, సఫిల్‌గూడ పార్కు, మైండ్ స్పేస్ (మాదాపూర్), మైహెూం నవదీప (మాదాపూర్), తార్నాక కమర్షియల్ కాంప్లెక్స్, ఇందూ అరణ్య (బండ్లగూడ). రాంకీ టవర్స్ (మాదాపూర్), మలేషియా టౌన్‌షిప్ (కేపీహెచ్‌బీ), ఎస్ఎంఆర్ వినయ్ (మియాపూర్), మైహెూం జ్యువెల్ పైప్‌లైన్ రోడ్డు (మియాపూర్), ఇందూ పార్చ్యూన్ (కూకట్‌పల్లి), పలు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు, హెచ్‌జీసీఎల్ కార్యాలయం (నానక్‌రాంగూడ) పూర్తి వివరాల కోసం కె.శంకర్ (ఈఈ)-9849909845, జె.గణేష్ (డిప్యూటీ ఈఈ)-7989371104 నంబర్లను సంప్రదించాలని హెచ్ఎండీఏ సూచించింది. హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ) ఏటా లక్ష వినాయక మట్టి విగ్రహాలు, గ్రేటర్ హైదరాబాద్ నగరపాలక సంస్థ (జీహెచ్ఎంసీ) రెండు లక్షల మట్టి ప్రతిమలను నగరంలోని రీజనల్ సర్కిళ్లలోని వార్డు కార్యాలయాల్లో పంపిణీ కార్యక్రమం చేస్తున్నారు.

## నృత్య కళానికేతన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలు...



**వేములవాడ ఆగస్టు 23 (మన వార్త ప్రతినిధి )** ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ, జిల్లా సాంస్కృతిక సంస్థల సమాఖ్య, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం సంయుక్త ఆధ్వర్యంలో వేములవాడలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి, ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు, ఉమ్మడి వరంగల్ జిల్లా కళాకారుల విభాగం కన్వీనర్, ఉద్యమ ఉత్తమ నంది అవార్డు గ్రహీత వెన్నమల్ల వెంకటేష్, నక్క వేణు, మారుపాక మొండయ్య, మారుపాక బుగులయ్య తదితర కళాకారులు హాజరయ్యారు.కార్యక్రమాన్ని ప్రారంభించిన కళా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, సేవా రత్న అవార్డుగ్రహీత యెల్ల పోశెట్టి మాట్లాడుతూ, జానపద కళలు ప్రజల జీవన విధానాన్ని ప్రతిబింబించే కళారూపాలు. ఇవి విజ్ఞానంతో పాటు వినోదాన్ని అందిస్తూ, మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. జానపద కళలను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రపంచ జానపద దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు, ఉమ్మడి వరంగల్ జిల్లా కళాకారుల విభాగం కన్వీనర్ వెన్నమల్ల వెంకటేష్ జానపద గీతాలు ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. జానపద కళా ప్రదర్శనలతో కూడిన ఈ కార్యక్రమం సందడిగా సాగింది.

## ప్రస్తుత సమాజంలో న్యాయవాదుల పాత్ర వెలకట్టలేనిది




**హనుమకొండ,ఆగష్టు 23:(మన వార్త ప్రతినిధి )** హనుమకొండలోని అంబేద్కర్ భవన్లో ఆదర్శ న్యాయ కళాశాల ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగత, చివరి సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా న్యాయమూర్తులు పాల్గొని జ్యోతి ప్రజ్వళన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ న్యాయ విద్యతో సమాజ సేవ చేసే గొప్ప అవకాశం లభిస్తుందని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ. నిర్మలా గీతాంబ, హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ కె.పట్టాభి రామా రావు అన్నారు. అదేవిదంగా న్యాయవాద వృత్తిలో నిత్య విద్యార్థిగా నేర్చుకుంటూనే ఉండాలన్నారు. నీతి,నిజాయితీలతో




ప్రజలకు సేవ చేయాలని అన్నారు. అనంతరం జబర్దస్త్ ఫేమ్ వెంకీ చేసిన మిమిక్రీ ప్రదర్శన అలరించింది. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు కనువిందు చేశాయి. ఈసందర్భంగా ప్రధాన న్యాయ మూర్తులు వీబీ. నిర్మలా గీతాంబ, డాక్టర్ కె.పట్టాభి రామారావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆదర్శ న్యాయకళాశాల చైర్మన్ బూర విద్యాసాగర్, ప్రిన్సిపాల్ పి.ప్రతిభ రాథోడ్, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దసరా, దీపావళి పండుగలకు 170 ప్రత్యేక రైళ్లు!




దసరా, దీపావళి పండుగల రద్దీ నేపథ్యంలో 170 ప్రత్యేక రైళ్లు నడపుతామని దక్షిణ మధ్య రైల్వే శాఖ ప్రకటించింది. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి 28వ తేదీ వరకు తిరుపతి-చర్లపల్లి (07481) మధ్య నాలుగు రైళ్లు, సెప్టెంబర్ 8వ తేదీ నుంచి 29వ తేదీ వరకు చర్లపల్లి- తిరుపతి (07482) మధ్య నాలుగు రైళ్లు నడపనున్నారు.సెప్టెంబర్ 5వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ప్రతి శుక్రవారం చర్లపల్లి-తిరుపతి (07011) మధ్య నాలుగు రైళ్లు, సెప్టెంబర్ 6వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ప్రతి శనివారం తిరుపతి నుంచి చర్లపల్లికి (07012) మధ్య నాలుగు రైళ్లు నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రైలు మల్కాజిగిరి, కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్, గద్వాల, కర్నూలు సిటీ, డోన్, గుత్తి, తాడిపత్రి, యర్రగుంట్ల, కడప, ఒంటిమిట్ట, రాజంపేట, రేణిగుంట స్టేషన్ల మీదుగా వెళ్లనుంది. అక్టోబర్ 1వ తేదీ నుంచి నవంబర్ 26వ తేదీ వరకు ప్రతి బుధవారం తిరుపతి-హిస్సార్ (07717) మధ్య 9 రైళ్లను నడుపుతున్నట్లు అధికారులు తెలిపారు. హిస్సార్ నుంచి తిరుపతికి (07718) రైలు అక్టోబర్ 5 నుంచి నవంబర్ 30వ తేదీ వరకు ప్రతి ఆదివారాల్లో నడపనున్నట్లు పేర్కొన్నారు. ఈ రైలు రేణిగుంట, రాజంపేట, కడప, యర్రగుంట్ల, తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు, డోన్, కర్నూలు సిటీ, గద్వాల, మహబూబ్‌నగర్, జడ్చర్ల, కాచిగూడ, మల్కాజిగిరి, మేడ్చల్, కామారెడ్డి, నిజామాబాద్, బాసర, ధర్మాబాద్, ముద్‌ఖేడ్, నాందేడ్, పూర్ణ, బస్మత్, హింగోళి, వాసిం, అకోలా, షేగావ్, మల్కాపూర్, భుసావల్, జల్‌గావ్, ధరన్‌గావ్, అమల్నేర్, నందుర్బార్, ఉద్నా, వడోదరా, రత్లామ్, మాండ్‌సోర్, నీమచ్, చిత్తౌర్‌ఘర్, భిల్వారా, బిజయ్ నగర్ నాసిర్‌బాద్, అజ్మీర్, కృష్ణాఘర్, పులేరా, రింగస్, సికర్, నవాల్‌ఘర్, ఝుంజును, చిరావా, లోహార్, సదుల్‌పూర్ స్టేషన్ల మీదుగా వెళ్లనుంది.నాందేడ్-ధర్మవరం (07189) ప్రత్యేక రైలు సెప్టెంబర్ 5వ తేదీ నుంచి 26వ తేదీ వరకు శుక్రవారాల్లో నడపనున్నారు. సెప్టెంబర్ 7 నుంచి 28వ తేదీ వరకు ధర్మవరం నుంచి నాందేడ్‌కు ఆదివారాల్లో నడిపిస్తున్నారు. ఈ రైలు ముద్‌ఖేడ్, ధర్మాబాద్, బాసర, నిజామాబాద్, ఆర్మూర్, లింగంపేట, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జమ్మికుంట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట, తిరుపతి, పాకాల, పీలేరు, మదనపల్లి, కదిరి స్టేషన్ల మీదుగా ధర్మవరం వెళ్లనుంది.సెప్టెంబర్ 5వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ప్రతి శుక్ర, ఆదివారాల్లో బెంగళూరు నుంచి బీదర్‌కు ప్రత్యేక రైలు (06530) నడపనున్నారు. బీదర్ నుంచి బెంగళూరుకు (06540) రైలును సెప్టెంబర్ 6 నుంచి 29వ తేదీ వరకు శని, సోమవారాల్లో నడిపించనున్నారు. యశ్వంత్‌పూర్-ధన్‌బాద్ (06563) ప్రత్యేక రైలును ఇవాల్టి నుంచి డిసెంబర్ 27వ తేదీ వరకు ప్రతి శనివారం నడిపించనున్నారు. ధన్‌బాద్ నుంచి యశ్వంత్‌పూర్ (06564) రైలును ఈ నెల 25వ తేద ఈనుంచి డిసెంబర్ 29వ తేదీ వరకు నడిపిస్తున్నారు.